# వాకిలి

సంపుటి 43 సంచిక 122 అక్టోబర్ 2019

పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి



# విషయ సూచిక


సంపాదకీయం – విజయ మాధవి గొల్లపూడి....................2

సెక్రెటరీ రిపోర్ట్ – వాణి మోటమర్రి ....................3


## శీర్షికలు


శ్రీమద్భగవద్గీత - పెయ్యేటి రంగారావు....................5

పేరడీల రాణి & ఎం.ఎల్.ఆర్.రాజా - విజయమాధవి గొల్లపూడి ....................11

ఒక్కేసి పువ్వేసి సందమామా - చెలమల్ల శంకర్....................14

దీపావళి - విజయమాధవి గొల్లపూడి....................17

సిడ్నీ అన్నమయ్య బృంద జ్ఞానయజ్ఞము- ఉషా శ్రీదేవి ....................20

దేవుళ్ళకూ తప్పలేదు- పెయ్యేటి రంగారావు ....................23

పసుపు ప్రాముఖ్యత - విజయమాధవి గొల్లపూడి....................25

పాట నేర్చుకుందామా/పాడుకుందామా....................28

మాతృభాషలను కాపాడుకోవాల్సిన అవసరం- ఉమామహేశ్ శనగవరపు ....................30

పేరులో తికమకలు - విజయమాధవి గొల్లపూడి....................32

అమెరికల్యాణోత్సవాలు - వంగూరి చిట్టెన్ రాజు ....................34

సినీమా చదువులు - పెయ్యేటి శ్రీదేవి....................38

బాలవాహిని....................44

ఆదిశక్తి - డి. కామేశ్వరి ....................45

**Telugu Association Inc.**
PO Box -1382, Parramatta, NSW 2124
ABN : 56 303 933 034
www.sydneytelugu.org
పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి!

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ అడ్మిన్ |
|---|---|---|
| విజయ మాధవి గొల్లపూడి | సాయి లక్ష్మీనారాయణ గొల్లపూడి | అపర్ణ సుసర్ల |

# సంపాదకీయం

తెలుగు భాషాభిమానులకు, పాఠకులందరికీ నమస్సులతో అక్టోబర్ వాహిని మాసపత్రిక మీ ముందుంచుతున్నాము. మీకందరికీ విజయదశమి శుభాకాంక్షలు.

సిడ్నీ తెలుగు అసోసియేషన్ అధ్యక్షునిగా రెండవసారి శ్రీ సతీష్ వరదరాజు గారు మరియు శ్రీమతి వాణి మోటమర్రి గారు కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నారు. తెలుగు అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరికీ అభినందనలు. మన తెలుగు అసోసియేషన్ దీపావళి సంబరాలు నవంబర్ 2 వ తేదీన శ్రీ దుర్గాదేవి ఆలయంలో జరుగనున్నాయి. మన తెలుగువారంతా ఈ కార్యక్రమానికి విచ్చేసి ఆనందించగలరని భావిస్తున్నాము.దీపావళి పండుగ అక్టోబర్ 27 వ తేదీన వస్తోంది.

ఈ సంచికలో మన భారతీయుల పవిత్ర గ్రంథం భగవద్గీత శ్లోకాలు ప్రతిపదార్థం, భావాలతో ప్రామాణిక గ్రంథాలద్వారా విశ్లేషించి వారి భాష్యం జోడించి శ్రీ పెయ్యేటి రంగారావుగారు అందిస్తున్నారు.

భగవద్గీత వ్యక్తిత్వ వికాసగ్రంథం. మనిషి అధైర్యపడినపుడు, గమ్యాన్ని, కర్తవ్యాన్ని నిర్దేసిస్తుంది. మన సాహిత్యం, పురాణగ్రంథాలనుంచి ఎన్నో విలువైన ఆణిముత్యాలు మహానుభావులు, ఋషులు అందించారు. రోజుకు ఒక అర్ధగంట మన తెలుగుభాషకు కేటాయించినా అమ్మభాషతో చక్కని అనుబంధం ఏర్పడుతుంది. భావజాలం, పదజాలం పరిధి పెరిగినకొద్దీ మరింత లోతుకు వెళ్ళి తెలుగు సాహిత్యంలోని రత్నాలు ఏరుకోవచ్చు. మనకి స్థానికంగా ఆస్ట్రేలియా ప్రభుత్వం నిధులను కేటాయించి మన భాష, సంస్కృతి పరిరక్షించుకోవడానికి ప్రోత్సహిస్తున్నారు. మన వంతు కర్తవ్యంగా ఈ మాధ్యమాలను బాగా వినియోగించుకున్నపుడు, ఒక మెట్టు పైకెక్కుతూ అభివృద్ధి సాధిస్తున్నామని తెలుసుకోవచ్చు. భాషాప్రవాహం అనంతం. నిరంతర అధ్యనం చేస్తూ ఉన్ననాడు విసుగు, విరామం కలగదు సరి కదా, ఇంకా మక్కువ ఏర్పడుతుంది భాషపై. అపుడు మన భాష గురించి చింత లేకుండా, సూర్యచంద్రులున్నంతవరకు తీయనైన మన తెలుగుభాష మన భావితరాలకు కూడా అందుతుంది, నిరంతరం మనతోనే నిలిచిఉంటుంది.

చీకటిలోనైనా చిరుదివ్వెను వెలిగించి, చుట్టూ వెలుగును ప్రకాశింపచేసే ఆశావాహ దృక్పథం అలవరచుకోవాలి.

ప్రస్తుతానికి వాహిని పత్రికలో పొందుపరచిన విషయాలు చదువుతూ, తెలుగుతేజాలంతా సంతోషంగా సమయాన్ని గడపగలరని భావిస్తూ

మీ శ్రేయోభిలాషి

విజయ గొల్లపూడి

0438293687

vahini@sydneytelugu.org

## ఎక్జిక్యుటివ్ కమిటీ


ప్రెసిడెంట్: సతీష్ వరదరాజులు
0408 469 758


వైస్ ప్రెసిడెంట్: శ్రీ మధు బైరెడ్డి
0425 209 397


సెక్రెటరీ: వాణి మోటమర్రి
0418 184 111


ట్రెసరర్:మూర్తి ఓలేటి
0402 137 475


కమిటీ మెంబర్: వీర్రాజు గున్నం
0431 714 501


కమిటి మెంబర్: మోహన్ కుమార్ పరస్సు 0419 219 526


కమిటీ మెంబర్: హరిబాబు కొల్లూరి
0425 291 032

## సబ్ కమిటీలు


వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి
0430 002 130


వాహిని ఎడిటర్:
విజయ గొల్లపూడి 0438 293 687


తెలుగు స్కూల్ కోఆర్డినేటర్
మల్లిక్ రాచకొండ 0431 680 092


వనితా మండలి కోఆర్డినేటర్
శోభ వెన్నలకంటి - 8901 3636


వెబ్ అడ్మిన్ : అపర్ణ సుసర్ల
0400 031 546


సిడ్నీ తెలుగు సీనియర్స్ కోఆర్డినేటర్
రవి సీతంరాజు

## UIA మెంబర్


శ్రీని పిల్లమట్టి
0452 025 666

## ఫైనాన్షియల్ అడ్వైసరి కమిటీ (FAC)


మూర్తి పోతుకూచి


శ్రీనాధ్ ఖండవల్లి


సుందరం రాచకొండ


ఆడిటర్
మధు వెన్నెలకంటి


పబ్లిక్ ఆఫీసర్
రవి సీతంరాజు

# SECRETARY REPORT

Dear Members, Greetings from Secretary's desk.

Our association's 2019 Annual General Body Meeting took place on Sun 22-Sep-2019 at West Epping Community Centre, Dent Street, Epping. The new executive committee (EC) for 2019-20 is formed unanimously.

Following are the details of the new committee:

Mr. Sateesh Babu Varada Raju, President
Mr. Madhu Sudana Reddy Byreddy, Vice President
Mrs. Vani Saradhi Motamarri, Secretary
Mr. Venkata Ramana Murthy Voleti, Treasurer

Executive Committee Members:
Mr. Mohan Kumar Parasu
Mr. Hari Babu Kolluri
Mr. Veeraraju Gunnam.

After taking the chair, the new committee thanked Mr. Ramesh Manne (outgoing Secretary) and Mr. Narasimha Rao Peddada (outgoing EC Member) for their valuable services to the association during 2018-19.

The EC is on war footing undertaking one of the annual flagship events of the association, Deepavali Celebrations on Saturday 02-Nov-2019, 4pm to 10pm at Sri Durga Temple Auditorium, 21 Rose Crescent, Regents Park. Overseas artists Smt Aruna Subbarao and Sri ML Raja have accepted our invitation to entertain the audience with Janapada Geyalu, Paradies and Light Music. You can see more information about artists in the next few pages of this Vahini edition.

Program details are being worked out. In due course, we will be sharing them with you all via. Radio, Web and Social Media. Please mark your diaries about the event date.

Executive Committee invites you all to come and take part in Deepavali Celebrations with your family and friends in big numbers.

For further details members can approach any of the committee members.

Upcoming Events:

- **2nd November 2019 – Deepavali Celebrations**
- **30 November 2019 – i) Seminar on Retirement Planning and**
  **ii) Expert talk on balance & flexibility'.**

Best Regards,

Vani Saradhi Motamarri
Secretary
Sydney Telugu Association

❖❖❖❖❖

**Vahini**

**వాహినికి మీ రచనలు పంపడానికి, సూచనలు, స్పందనలు తెలుపడానికి మీరు పంపవలసిన మా చిరునామా - vahini@sydneytelugu.org**

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

❖❖❖❖❖

## విజ్ఞప్తి

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, విజయ మాధవి గొల్లపూడి vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 25వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.

Disclaimer: It may be that this magazine uses some freely available content and material from web purely for informative purposes.

❖❖❖❖❖

# శ్రీమద్భగవద్గీత

భాష్యం: శ్రీ పెయ్యేటి రంగారావు, హైద్రాబాద్

## భగవద్గీత ఉపోద్ఘాతం



మంచికి చెడుకి మధ్య జరిగిన సంకుల సమరం! కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలకు, సత్త్వగుణానికి మధ్య జరిగిన యుద్ధం! అదే మహాభారత సంగ్రామం! కర్తవ్యపాలన చెయ్యలేని వానికి, ముఖ్యమైన సమయంలో సముచితమైన నిర్ణయాలు తీసుకోలేని వానికి, ఎంత క్షాత్రముంటే ఏమి లాభము? దీపం వెలగాలంటే వత్తిని ఎగదొయ్యాలి. లేక, ఈ రోజుల్లో సైతే గోడ మీద వున్న స్విచ్ నొక్కాలి.

అదృష్టం ఏమంటే భగవంతుడు మంచి వైపు వుండడం. అర్జునుడు నాకు నీ అక్షౌహిణులు వద్దు, పరమాత్మా, నీవు నా వైపు నిలచి వుంటే చాలు అని తన భక్తి తత్త్వాన్ని చాటుకున్నాడు. అందువల్లనే, ఒక్క క్షణంలో యుద్ధభూమిని వదలి వెళిపోవాలనుకున్న అర్జునునికి శ్రీకృష్ణ పరమాత్మ ధర్మాధర్మ విచక్షణ, కర్తవ్య నిర్వహణల గురించి విశదీకరించి అర్జునుని కర్తవ్యోన్ముఖుని చేసాడు.

మనందరం అర్జునులమే. సరి అయిన సమయంలో సరైన నిర్ణయాలు తీసుకోలేని అసమర్థులమే. అందుకే పరమాత్మ మనందరి కోసమే భగవద్గీతను బోధించడం జరిగింది.

అయ్యో, పాఠశాలలలో భగవద్గీత చెప్పటల్లేదే అని విచారించ వద్దు. దేశంలో పరిస్థితులు ఇలా వున్నాయే అని ఖేదించ వద్దు. నా వయసు ఇంకా చిన్నది. ఇప్పటి నుంచే భగవద్గీత నాకెందుకు అనుకోవద్దు. అయ్యో, జీవితకాలం గడిచిపోయిందే? ఈ వార్ధక్యంలో ఇంక భగవద్గీత నన్నేమి ఉద్ధరిస్తుంది అని నిరాశ పడవద్దు. మనలోనికి ప్రకాశాన్ని ప్రసరింప జేసుకుందాము. రోజూ భగవద్గీత లోని ఒక్క శ్లోకం అర్థం చేసుకుంటూ చదవండి. మెల్లమెల్లగా మనకు మార్గం కనిపిస్తుంది. ఆ దారిలో వెళ్తే మనకు జీవన సాఫల్యం లభిస్తుంది.

మీకు తెలుసా? ఏదైనా ఒక సమస్యకు సమాధానం కావలసి వచ్చినప్పుడు కనులు మూసుకొని శ్రీకృష్ణుని ధ్యానించుకుని అప్పుడు భగవద్గీత తెరిచి, అక్కడున్న శ్లోకం చదువుతే ఆ శ్లోకంలో ఆ సమస్యకు పరిష్కారం కనిపిస్తుందట.

షట్కర్మలు:

స్నానం సంధ్యా జపో హోమో దేవతానాం చ పూజనమ్ | ఆతిథ్యం వైశ్వదేవం చ షట్కర్మాణి దినే దినే ||

స్నానము సర్వకర్మలకు సాధారణం కాబట్టి ఇది షట్కర్మలలో ఒకటిగా పరిగణింప బడదు. సంధ్య, జపము, హోమము, దేవతా పూజనము,ఆతిథ్యము, వైశ్వదేవము (విశ్వదేవతలను గూర్చి చేసెడు హోమాదులు) - ఇవి షట్కర్మలు.

భగవద్గీత ఒక సద్గురువు వంటిది. ఎవరికి ఏది అవసరమో దానిని బోధించి, వారిని సన్మార్గంలో ప్రవేశపెట్టి, జన్మాంతరాన ఉత్తమగతులను ప్రాప్తింప జేస్తుంది.

పురుషార్థములు

(సేకరణ)

పురుషార్థాలు నాలుగు. అవి ధర్మం, అర్థం, కామం, మోక్షం. ఈ నాలుగింటిలోకి మోక్షం ఉత్తమమైనది, అన్నిటికన్న గొప్పది అని అన్ని మతాలవారు అంగీకరించిన విషయమే. అసలు మోక్షం అంటే ఎటువంటిది? ఈ విషయమై ఒక్కొక్క మతం వారికి ఒక్కొక్క అభిప్రాయం వుంది.

'దుఃఖజన్మ ప్రవృత్తి దోష మిథ్యాజ్ఞానానామత్తరోత్త రాపాయే తదనంతరాపాయాదపవర్గః' అన్న గౌతమ సూత్రాన్ననుసరించి.........

దుఃఖము, జన్మము, ప్రవృత్తి, దోషము, మిథ్యాజ్ఞానము అన్న ఈ అయిదింటిలో ఆఖరిదైన మిథ్యాజ్ఞానం ఎప్పుడు నశిస్తుందో అప్పుడు దోషం నశిస్తుంది. దోషం ఎప్పుడు నశిస్తుందో అప్పుడు ప్రవృత్తి నశిస్తుంది. ప్రవృత్తి ఎప్పుడు నశిస్తుందో అప్పుడు జన్మనాశము కలుగుతుంది. దానివలన దుఃఖం నశిస్తుంది. అదే మోక్షము అని భావము.

చార్వాకాది నాస్తికులు 'స్వాతంత్ర్యమేవ మోక్షః' అంటే స్వాతంత్ర్యమే మోక్షము అని అభిప్రాయ పడుతున్నారు.

వైష్ణవులు 'సాయుజ్యమేవ మోక్షః' అంటే విష్ణు సన్నిధికి చేరుకుని, అక్కడ విష్ణుసమాన రూపధారులై, నారాయణుని సన్నిధిలో నివసిస్తూ, లక్ష్మీదేవి నివాసస్థానమైన విష్ణు వక్షస్థలాన్ని మాత్రం పరిత్యజించి, ఇతర భోగాల నన్నింటిని అనుభవిస్తూ, వైకుంఠంలో శాశ్వతంగా నివసించడమే మోక్షము అంటున్నారు.

మధ్వులు జీవులలో కొందరు ముక్తజీవులని, మరి కొందరు బద్ధజీవులని వుంటారని, అందులో బద్ధజీవులు ఎప్పుడు బద్ధులయ్యే వుంటారని, ముక్తజీవులెప్పుడూ ముక్తులయే వుంటారని, వారు ముక్తి యందు వైషమ్యం కలిగి వుంటారని, మోక్షము సర్వోత్కృష్టమని తలుస్తారు.

మొత్తానికి అందరూ మోక్షం సర్వోత్కృష్టమైనది అని అంగీకరిస్తారు.

అటువంటి మోక్షాన్ని సాధించాలంటే, అర్థ కామములను ధర్మమనే పురుషార్థానికి ఉపయోగిస్తూ, ఫలము నాశించకుండా వుండి, అన్ని కర్మలను ఈశ్వరార్పణం చేస్తూ, వేదాంత శ్రవణం చెయ్యాలి. వేదాంతానికి మూలం ఉపనిషత్తులు. ఆ ఉపనిషత్తులనే కురు క్షేత్ర సంగ్రామం జరగబోయే ముందు, గురువులు, సోదరులు, పితృ పుత్రాదుల వధను తలపోసి, శోక మోహములలో తగులుకుని, కర్తవ్యతా విమూఢుడై, నిశ్చేష్టుడై నిలబడి పోయిన అర్జునునికి శ్రీకృష్ణపరమాత్మ ఉపదేశించాడు. అదే భగవద్గీత! అందుకే ప్రతి అధ్యాయం చివర్లో 'భగవద్గీతాసూపనిషత్సు' అని శ్రీ వేదవ్యాసమహర్షులవారు వ్రాసారు.

తత్త్వమసి

(సేకరణ)

ఉపనిషత్తులన్నీ జీవబ్రహ్మైక్యాన్ని బోధిస్తున్నాయి. 'తత్త్వమసి', 'అహం బ్రహ్మాస్మి', 'అయమాత్మా బ్రహ్మ', 'ప్రజానం బ్రహ్మ' అన్న మహావాక్యాలన్నీ బోధిస్తున్నది ఇదే.

ఇందులో 'తత్త్వమసి' అన్న మహావాక్యాన్ని చూద్దాం. ఇందులో 'తత్', 'త్వం', 'అసి' అని మూడు పదాలు వున్నవి. అందులో 'తత్' అన్న పదం పరమాత్మని బోధిస్తోంది. 'త్వం' అన్న పదం జీవాత్మని బోధిస్తోంది. 'అసి' అన్న పదం జీవబ్రహ్మలకైక్యమును బోధిస్తోంది.

అలాగే భగవద్గీత 18 అధ్యాయాలు గలది. మూడు భాగాలుగా చేస్తే ఒక్కొక్క భాగంలో ఆరు అధ్యాయాలు. అంటే భగవద్గీత మూడు షట్కములుగా విభజింప బడింది. షట్కమంటే ఆరు అధ్యాయాలు.

అందులో మొదటి షట్కం, 'న జాయతే మ్రియతే వ కదాచిత్' (2-20), 'దేహీ నిత్య మధ్యోయం' (2-30), 'వేదా వినాశినం నిత్యం' (2-21), 'అచ్ఛేద్యోయ మదాహ్యోయం' (2-24) మొదలైన వాక్యాల చేత జీవస్వరూపాన్ని బోధిస్తోంది.

రెండవ షట్కం 'అహం సర్వస్య జగతః ప్రభవః ప్రళయస్తథా' (7-6), 'మయి సర్వ మిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ' (7-7), 'అహ మాది ర్హి భూతానాం', 'అహ మాత్మా గుడాకేశ' (10-20) మొదలైన వాక్యాల చేత పరమాత్మ స్వరూపాన్ని బోధిస్తోంది.

మూడవ షట్కం 'క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి' (13-2), 'మమైవాంశో జీవలోకే' (15-7), 'తతో మాం తత్త్వతో జ్ఞాత్వా విశతే తదనంతరం' మొదలైన వాక్యాలచేత జీవ బ్రహ్మల అభేదాన్ని బోధిస్తోంది. కాబట్టి భగవద్గీత 'తత్త్వమసి' అను మహావాక్యాన్ని తెలుపుతోంది. ఈ విధంగా ఉపనిషత్తులనే బోధిస్తున్నందు వలన 'భగవద్గీతా సూపనిషత్సు' అని అధ్యాయాల చివర్లో చెప్పడం జరిగింది.

## అధ ప్రథమోధ్యాయః = అర్జున విషాదయోగః (మొదటి అధ్యాయము - అర్జున విషాదయోగము)

1.

ధృతరాష్ట్ర ఉవాచ

ధర్మక్షేత్రే కురుక్షేత్రే సమవేతా యుయుత్సవః |

మామకాః పాండవాశ్చైవ కిమకుర్వత సంజయ ||1||

సంజయ = ఓ సంజయా!

ధర్మక్షేత్రే = ధర్మక్షేత్రమైన.

కురుక్షేత్రే = కురుక్షేత్రంలో.

సమవేతాః = చేరియున్న వారును,

యుయుత్సవః = యుద్ధకాంక్ష గలవారును అగు,

మామకాః = నా వారు

చ = మరియు,

పాండవాః = పాండవకుమారులును

ఏవ = కలిసి

కిమ్ = ఏమి

అకుర్వత = చేసిరి?

ధర్మరాజాదులు రాజసూయ యాగం నిర్విఘ్నంగా పూర్తి చేసిన తర్వాత, దుర్యోధనాదుల చేత జూదానికి ఆహ్వానింప బడ్డారు. అక్కడ శకుని మాయోపాయం వలన కపటద్యూతంలో ఓడిపోయి, పన్నెండు సంవత్సరాలు అరణ్యవాసం చేసారు. తర్వాత ఒక సంవత్సరం విరాటుని కొలువులో చేరి, అజ్ఞాతస్వరూపులై గడిపారు. దానితో కౌరవులు విధించిన షరతు పూర్తి అయింది. ఇంక వారికి న్యాయంగా రాజ్యాధికారం సంక్రమించాలి. కాని మత్సరంతో దుర్యోధనుడు వారి రాజ్యం వారికివ్వడానికి అంగీకరించలేదు. చివరి ప్రయత్నంగా పాండవులు శ్రీకృష్ణుని దూతగా రాయబారానికి పంపారు. ఆయన ధృతరాష్ట్రుడిని పాండవులకు కనీసం ఐదు ఊళ్ళయినా ఇమ్మని కోరాడు. ధృతరాష్ట్రుడు పుత్రప్రేమలో పడి, రాజుగా తన కర్తవ్యం మరిచిపోయాడు. దుర్యోధనుడు అహంకరించి సూదిమొన మోపేటంత జాగా కూడా ఇవ్వమని చెప్పాడు. ఇంక తప్పనిసరి పరిస్థితులలో పాండవులు కౌరవులతో యుద్ధానికి సన్నద్ధమయ్యారు.

ధర్మక్షేత్రమైన కురు క్షేత్రంలో పాండవులు, కౌరవులు తమ తమ సైన్యాలను మోహరించారు.

ఆ సమయంలో అంధుడైన ధృతరాష్ట్రుడు కురుక్షేత్రంలో జరగబోతున్న యుద్ధం గురించి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్న కోరికతో తన వద్దనున్న సంజయుడిని ఇలా ప్రశ్నించాడు, 'ఓ సంజయా! ధర్మానికి, ధర్మజ్ఞానానికి అభివృద్ధికారణమైన కురుక్షేత్రంలో యుద్ధానికి సిద్ధపడ్డ నా కుమారులైన దుర్యోధనాదులు, పాండవులైన ధర్మరాజాదులు ఏమి చేస్తున్నారో నాకు తెలపవలసినది.'

గమనించ వలసిన విషయం ఏమిటంటే ధర్మ శబ్దంతో గీత ప్రారంభమైంది. అది మంగళవాచకం. శ్రీకృష్ణుడు ధర్మస్వరూపుడు. ధర్మ అన్న పదంతో వ్యాసమహర్షి గీతను ప్రారంభించి, ధర్మస్వరూపుడైన శ్రీమన్నారాయణుడిని కీర్తించాడు. ధృతరాష్ట్రుడు అంటే రాష్ట్రాన్ని ధరించిన వాడు. తనది కాని రాష్ట్రాన్ని తనదిగా భావించిన వాడు ధృతరాష్ట్రుడు. ఈ ప్రపంచం, ఈ దేహం, ఈ ఇంద్రియాలు, మనస్సు, బుద్ధి మొదలైనవి దృశ్యాలు. అవి తాను కాదు. దృక్కగు ఆత్మ ఒక్కటే తాను. అంతే గాని దేహాదులు తాను కాదు. కాని అజ్ఞాని తనది కానట్టి వాటిని తనదిగా భావించుకుంటున్నాడు. వాటిపైన మమకారాన్ని పెంచుకుంటున్నాడు. నేను, నాది అన్న అహంభావం కలిగి ఉంటున్నాడు. ఆ విధంగా మోక్షానికి దూరమవుతున్నాడు.

ధృతరాష్ట్రుడికి పుత్రవ్యామోహం ఎంత వుందో ఈ శ్లోకంలో తెలుస్తోంది. మామకాః అని కౌరవులు తన వారని, పాండవాః అంటే పాండవులు పెరవారని పలికాడు.

సంజయుడు అంటే సమ్యక్ జయము కలవాడు. ఇంద్రియాదులను నిగ్రహించిన వాడు అని భావం. ఆయన మహానుభావుడు కనుకనే గీతను వివరించే మహద్భాగ్యం ఆయనకు కలిగింది.

కురువులు అంటే కరణములు, అనగా ఇంద్రియములు. వానికి క్షేత్రము దేహము. ఈ దేహమే సర్వధర్మ సాధకము కాబట్టి ధర్మక్షేత్రము అయినది.

మామకాః = నాది అనే భ్రాంతిని కలిగించేవి. అవే కామ క్రోధాదులు.

పాండుః అంటే శుద్ధి. తత్పుత్రులు పాండవులు. అవే క్షమ, వైరాగ్యం, సంతోషం మొదలైనవి. పాండవులు విద్యావంతులైన సౌమ్యులు.

అడుగుతున్న ధృతరాష్ట్రుడు పుట్టుకతో గుడ్డివాడు. అనగా విజ్ఞాన నేత్రాలు లేనివాడు. ఐనా మోక్షాన్ని కోరుకుంటున్న ముముక్షువు. ఇక్కడ మోక్షగామి అయిన ధృతరాష్ట్రుడు, జ్ఞాని అయిన సంజయుడిని 'ధర్మక్షేత్రమైన నీ శరీరంలో

మమకారాభినివేశకములు, అసురప్రవృత్తులైనటువంటి కామక్రోధాదులు, సాత్త్వికములు, దైవప్రవృత్తులైనటువంటి క్షమావైరాగ్యాలు కలిసి సంఘర్షించుకొంటున్న సమయంలో వేనిని ఏవి జయిస్తాయి?' అని ప్రశ్నిస్తున్నాడు.

ఓం నమో భగవతే వాసుదేవాయ!

❖❖❖❖❖




❖❖❖❖❖



❖❖❖❖❖



తెలుగు అసోసియేషన్ సిడ్నీ
SYDNEY TELUGU ASSOCIATION INC., PRESENTS
www.sydneytelugu.org
www.facebook.com/sydneytelugu
Dr. ARUNA SUBBARAO
JANAPADA AND PARADI QUEEN
ML RAAJA
MUSIC DIRECTOR AND SINGER
దీపావళి వేడుకలు
2019కు ఆహ్వానం
2ND NOV 2019 SATURDAY, 4.00PM - 10.00PM
Durga Devi Devasthanam Auditorium, 21 Rose Crescent, Regents Park, NSW 2143
TICKET FARES (Includes dinner)
VIP $50
ADULT $20
CHILD $10
LIFE MEMBER $15
Celebrate this event with...
YOUR FAMILY & FRIENDS
Designed by Sunil, DSLRcrew - 0403226300
CENTRAL EQUITY
Apex Dental Centre
WESTMEAD DOCTORS
VINS Taxation Services
TaxNET
Venkat Kantpudi, Mortgage Broker & Tax Agent Mobile: 0421374365
SMG Stone
SMG Stone pty ltd.
Mirch Masala
lolu ginger
ARA VAULTS
Family Care GP
SIRI SAMPADA
SoftLabs
Rainbow Dental Practice
Dr. Shalini Sunkara
INDAUS IMMIGRATION
Swagath
RAY
For sponsorships, stalls at the venue , contact EC members
For Further Details & Tickets Contact: Madhu Byreddy 0425209397 | Vani Motamarri 0418184111
Murthy Voleti 0402137475 || Mohan Kumar Parasu 0419219526- || Hari Kolluri 04255291032| Raj Gunnam 0431712501
President: SATEESH BV RAJU Mobile: 0408469758 Email: president@sydneytelugu.org

## పేరడీల రాణి - శ్రీమతి అరుణ సుబ్బారావు



సినిమా చిత్రగీతాలకు తనదైన బాణీలో సమాజంలో వివిధ అంశాలను జోడిస్తూ పేరడీలను సృష్టిస్తున్న శ్రీమతి అరుణ సుబ్బారావు గారు, సిడ్నీ తెలుగు అసోసియేషన్ నిర్వహిస్తున్న దీపావళి సంబరాలకు విచ్చేస్తున్నారు. తన పేరడీలతో తెలుగువారిని ఆనందింపచేయనున్నారు. పేరడీ అంటే ట్యూన్‌కు తగ్గట్టు జోక్స్ జోడించడం కాదు... సామాజిక సమస్యలను ఎత్తి చూపే పవర్‌ఫుల్ ఆయుధం అంటారు వారు.

పేరడీ అంటే పాటను రివర్స్ ఇంజనీరింగ్ చేయడం. అది కూడా అందరూ మెచ్చేలా. ఈ టెక్నిక్‌లో పూర్తి పట్టుసాధించిన అరుణా సుబ్బారావు జాతీయ అంతర్జాతీయ వేదికల్లో వేలాది ప్రదర్శనలిచ్చారు. శాస్త్రీయ సంగీతంలో ప్రవేశం ఉన్న ఆమె అనుకోకుండా పేరడీ పాటలు పాడటం మొదలుపెట్టారు. సొంతంగా ఒక అల్బం చేయడానికి ప్లాన్ చేస్తున్న సమయంలో తన బృందంతో కలిసి హోటల్‌కు వెళ్ళారు. ఎంతసేపైనా బేరర్ రాకపోయే సరికి తిండి గురించి ఆలోచిస్తూ మిర్చీ బజ్జీ ఒక పాట పాడారు. ఆ లైన్ మిగితా వారికి బాగా నచ్చడంతో తరువాత టీ గురించి పాడారు. అదీ నచ్చడంతో అక్కడే ఉన్న మెజిషియన్ చొక్కాపు వెంకటరమణ పేరడి గురించి ఆలోచించమని సలహానిచ్చారు. అదే రోజు సాయంత్రం మిర్చీబజ్జీ పాటను పూర్తి చేసారు. అలా మొదలైన పేరడి...ఆమె జీవితంలో భాగమైంది.

ఐదేళ్లకే తొలి ప్రదర్శన : అరుణ తండ్రి ఏఆర్ రాజు పోస్ట్ ఆఫీసులో ఉద్యోగం చేసేవారు. సంగీతం, నాటకాలు అంటే ఇష్టంతో ఇంట్లోనే సాధనం చేసేవారు. అలాంటి వాతావరణంలో పెరిగిన ఆరుణ స్కూల్లో అల్లూరి సీతారామ రాజు నాటకం వేసి తెలియకుండానే కళాకారిణిగా అరంగేట్రం చేసింది. తరువాత ప్రభుత్వ పథకాలు, సామాజిక సమస్యలపై అవగాహన కల్పించడానికి తమ్ముడు ఏఆర్‌కె రాజుతో కలిసి తెలుగు రాష్ట్రాల్లోని జిల్లాలన్నీ తిరిగి అలా జిల్లాలన్నింటిలో ప్రోగ్రామ్స్ చేసి చివరికి ఎన్టీఆర్ ఆస్థాన గాయనిగా ఎదిగారు.

తల్లి అని పిలిచిన ఎన్టీఆర్: 1983లో ఎన్టీఆర్ పార్టీ స్థాపించాక రెండో సభను తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఆయన వేదికపైకి రావడానికి ఇంకా సమయం ఉండటంతో అరుణా సుబ్బరావు, ఆమె సోదరుడు ఇద్దరు సినిమా, భక్తి పాటలను పాడతున్నారు. బొబ్బిలి పులి సినిమాలోని జననీ సన్మభూమిచ్ఛ స్వర్గాదపీ గరీయసీ.. ఏ తల్లినిను కన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదిరా అని పాడుతున్న టైమ్‌లోనే ఎన్టీఆర్ సభలోకి ప్రవేశించారు. చుట్టుపక్కలే ఎంత మంది ఉన్నా ఎవరివైపు చూడకుండా.. స్టేజ్‌మీదికి వెళ్లేవరకు ఆగలేదు. స్టేజ్ ఎక్కగానే ఎక్కడ నా తల్లి అని పాట పాడుతున్న అరుణను చూసి ఆశీర్వదించారు. ఆమె తండ్రిని పిలిచి పిల్లలిద్దరు లవకుశల్లా ఉన్నారు.. ఇప్పటి నుంచి మా తల్లిగారు, వారి తమ్ముడు మా వద్దే ఉంటారు. వారి చదువుకు ఇబ్బందికాకుండా నేను చూసుకుంటా అన్నారు. అలా ఎన్టీర్ సభలో ఆస్థాన గాయకులుగా అరుణ, ఆమె సోదరుడు ఫిక్స్ అయిపోయారు. ఎన్టీఆర్ అరుణను తల్లి అని పిలిచేవారు.. ఎన్టీఆర్‌ను ఆమె అన్నగారు అనేవారు. సీఎం అయ్యాక కూడా వివిధ సభల్లో తల్లి పాటలు ఉండాలని చెప్పేవారు ఎన్టీఆర్. కొంతకాలం తర్వాత శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడానికి వెళ్లిన అరుణ మిగితా కార్యక్రమాలకు దూరం అయ్యారు.

సెకండ్ ఇన్నింగ్స్ : పెళ్లికి ముందు అరుణా సుబ్బారావు కళాకారిణిగా బాగా బిజీగా గడిపారు. ఒక ప్రైవేటు సంస్థలో పని చేసే సుబ్బారావుతో వివాహం జరిగాక మరింత బిజీ అయ్యారు. ఒకవైపు స్టేజ్ షోలు..మరో వైపు కొత్త బాధ్యతలు. వీటన్నింటినీ సమన్వయం చేయడానికి మొదట్లో కష్టం అనిపించేదట. కానీ భర్త, పిల్లలు సపోర్ట్ దొరికింది. దీంతో పేరడీ షోలకు వెళ్లే ఏ అవకాశాన్ని చేజార్చుకునే అవసరం రాలేదు. ఇంత బిజీగా ఉన్న పుస్తకాలు చదవడానికి కూడా ఎక్కువ టైమ్ కేటాయిస్తారు అరుణ. పాటలంటే ఈ మధ్య వచ్చి హిట్ అయినవే కాదు...పాతవి కూడా. ఇప్పుడు ర్యాప్ మ్యూజిక్‌లో దొరకని సాహిత్యం, ఊరట పాత కాలం పాటల్లో పక్కాగా దొరుకుతుందంటున్నారు. అందుకే ఇప్పటికీ ముప్పై నలబై ఏళ్ల క్రితం నాటి పాటలు వింటానంటారు. తన బుర్రలో వేల పాటలున్నాయని.. ఎపుడూ ఏదో అక పాట ప్లే అవుతూ ఉంటుందట. సంగీతం, సాహిత్యంపై లోతైన అవగాహన ఉంది కాబట్టే పేరడీలో ఎన్నో ప్రయోగాలు చేయగలిగాను అంటారు.

**రికార్డులు**

స్టేజ్‌షోలే కాదు ఎన్నో టీవి ఛానల్స్‌లో గెస్ట్‌గా, హోస్ట్ వెళ్లారు. ఓ ఎంటర్‌టైన్‌మెంట్ ఛానల్‌లో వచ్చే ఆహా ఈహీ ఓహో పేరడీ పాటల కార్యక్రమానికి జడ్జ్‌గా కూడా వ్యవహరించారు. 30 సంవత్సరాల కళా ప్రస్థానంలో ఎన్నో అవార్డులతో పాటు పలు రికార్డులను క్రియేట్ చేశారు. అక్షర క్రమంలో 9 భారతీయ భాషలు, 9 యాసలు, 9 సందేశాలతో 108 నిముషాల్లో 108 జానపద గీతాలు పాడి బుక్ ఆఫ్ స్టేట్ రికార్డ్స్, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్, స్టార్‌వరల్డ్ రికార్డ్స్‌లో చోటు సంపాదించారు. వంద నిమిషాల్లో వంద పేరడీ పాటలు పాడి లిమ్కా బుక్‌లో చోటు సంపాదించుకున్నారు. ఏఆర్ కే రాజు ఆలాపన సంస్థను స్థాపించి కొందరికి శిక్షణనిస్తున్నారు.

## గాయకులు, సంగీతదర్శకులు ఎం.ఎల్. ఆర్. రాజా

**సిడ్నీ దీపావళి సంబరాలకు విచ్చేస్తున్న మరో కళాకారుడు ఎం. ఎల్ రాజా. ఆయన సంగీత దర్శకులు మరియు గాయకులు పాటల రచయిత,కొరియోగ్రాఫర్ ఇంకా డబ్బింగ్ కూడా చెపుతారు. ఒకరకంగా వీరు బహుముఖ ప్రజ్ఞాశాలి అని చెప్పవచ్చు. 2005 నుండి 1500 కి పైగా కార్యక్రమాలు చేసారు. దశరా పండుగ సందర్భంగా ఎంఎల్ఆర్ అకాడమీ బృందంతో కలిసి ప్రతి సంవత్సరం హైదరాబాద్‌లో స్వరనీరాజనం కచేరీని నిర్వహిస్తారు**



వారు పలు అవార్డులను అందుకున్నారు. ముఖ్యంగా బెస్ట్ మ్యూజిక్ - తెలంగాణా తేజోమూర్తులు, నృత్య నాటికలు ప్రపంచ తెలుగు మహాసభలలో నిర్వహించినందుకు గాను ఆప్తమిత్ర అవార్డ్ ను పొందారు. పాశ్చాత్య ఫ్యూజన్ సంగీతం, జానపదసంగీతం, సాంస్కృతిక నృత్యనాటికలతో పలు ప్రదర్శనలు ఇచ్చారు.

వారు రూపొందించిన సంగీత ఆల్బమ్స్ రామచంద్రాయ జనక, ఉగాది ప్రత్యేక పాట, బతుకమ్మ పాట, ప్రాణం ఖరీదు, మిర్రర్ ఇంకా మరికొన్ని చిత్రాలకు సంగీతం అందించారు. సిడ్నీ తెలుగు అసోసియేషన్ దీపావళి వేడుకలకు విచ్చేస్తున్న శ్రీమతి అరుణ సుబ్బారావుగారికి, రాజాగారికి వాహిని ఆత్మీయ స్వాగతం పలుకుతోంది.

ఇక్కడ వారు సంగీత దర్శకత్వం వహించిన బతుకమ్మ పాట లింకు ఇస్తున్నాము, విని ఆనందించండి.

https://www.youtube.com/watch?v=wGCVEXPSpvE

❖❖❖❖❖

## ఒక్కేసి పువ్వేసి సందమామ - ఒక్క జాము లాయె సందమామ– శివం పాట

**శ్రీ చెలమల్ల శంకర్, సిడ్నీ**



మిత్రులారా మీ అందరికీ బ్రతుకమ్మ మరియు దసరా పండుగ శుభాకాంక్షలు

సిడ్నీ లో సమయం తెలంగాణ సమయం కంటే 4 .5 / 5. 5 గంటలు ముందు కాబట్టి ముందుగా ప్రారంభమయిన మన తెలంగాణ వనితల బతుకమ్మ పండుగని చూడడానికి శివుడు సిడ్నీకి వచ్చి, బతుకమ్మ ఆట పాటల్ని ఆస్వాదిస్తూ ఆనంద భరితుడయ్యి మిగతా ప్రపంచాన్ని మరచిపోయాడు. పూజల్లో ఒకచోట శివుడి అవసరం పడి తెలంగాణలో శివుడికోసం ఎదురు చూస్తున్నారు.

ఈ 2 జాముల కాలం తేడాలో ఒక్కటే పాటని అక్కడా ఇక్కడా ఎలా పాడుతున్నారో చూడండి.

1)

తెలంగాణ: ఒక్కేసి పువ్వేసి సందమామ - ఒక్క జాము లాయె సందమామ

**సిడ్నీ: ఓం ....ఒక్కేసి అక్షరమేసి సందమామ - ఒక్క జాము లాయె సందమామ**

తెలంగాణ: శివుడికి శ్రీ గద్దె సందమామ - మాకు సారె గద్దె సందమామ

**సిడ్నీ: ఓంకార నాదంతో సందమామ - నేను పాటను రాస్తి సందమామ**

తెలంగాణ: శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

**సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ**

2)

తెలంగాణ: రెండేసి పూలేసి సందమామ - రెండు జాము లాయె సందమామ

**సిడ్నీ: రెండేసి అక్షరాలేసి సందమామ - రెండు జాము లాయె సందమామ**

తెలంగాణ: శివ పూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

**సిడ్నీ: రుద్ర నామముతోటి సందమామ - నేను శివుడిని గొలువ సందమామ**

**సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ**

3)

తెలంగాణ: మూడేసి పూలేసి సందమామ - మూడు జాము లాయె సందమామ

**సిడ్నీ: మూడేసి అక్షరాలేసి సందమామ - మూడు జాము లాయె సందమామ**

తెలంగాణ: శివుడింక రాడాయె సందమామ - శివుని పూజలాయె సందమామ

సిడ్నీ: శంకర నామముతో సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

4)

తెలంగాణ: నాలుగేసి పూలేసి సందమామ - నాలుగు జాము లాయె సందమామ

సిడ్నీ: నాలుగేసి అక్షరాలేసి సందమామ - నాలుగు జాము లాయె సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: జగదీశ నామముతో సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

5)

తెలంగాణ: అయిదేసి పూలేసి సందమామ - అయిదు జాము లాయె సందమామ

సిడ్నీ: అయిదేసి అక్షరాలేసి సందమామ - అయిదు జాము లాయె సందమామ

తెలంగాణ: శివుడింక రాడాయె సందమామ - శివుని పూజలాయె సందమామ

సిడ్నీ: పంచాక్షరి నామముతో సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

6)

తెలంగాణ: ఆరేసి పూలేసి సందమామ - ఆరు జాము లాయె సందమామ

సిడ్నీ: ఆరేసి అక్షరాలేసి సందమామ - ఆరు జాము లాయె సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: నాగ భూషణుడు నామముతో సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

7)

తెలంగాణ: ఏడేసి పూలేసి సందమామ - ఏడు జాము లాయె సందమామ

సిడ్నీ: ఏడేసి అక్షరాలేసి సందమామ - ఏడు జాము లాయె సందమామ

తెలంగాణ: రత్నాల గౌరు సందమామ - నీ రాసి కలుపుల్లు సందమామ

సిడ్నీ: మాటల మంత్రాలతో సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

8)

తెలంగాణ: ఎనిమిదేసి పూలేసి సందమామ - ఎనిమిది జాము లాయె సందమామ

సిడ్నీ: ఎనిమిదేసి అక్షరాలేసి సందమామ - ఎనిమిది జాము లాయె సందమామ

తెలంగాణ: తీగె తీగెల బిందె సందమామ - రాగి తీగెల బిందె సందమామ

సిడ్నీ: మాటల్ని పాటలు చేసి సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

9)

తెలంగాణ: తొమ్మిదేసి పూలేసి సందమామ - తొమ్మిది జాము లాయె సందమామ

సిడ్నీ: తొమ్మిదేసి పూలేసి సందమామ - తొమ్మిది జాము లాయె సందమామ

తెలంగాణ: రాసి వడబోసి సందమామ - రాసి గలుపరావె సందమామ

సిడ్నీ: పాటలు మాలలుగా చేసి సందమామ - నేను శివుడిని గొలువ సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

10)

తెలంగాణ: పదేసి పూలేసి సందమామ - పది జాము లాయె సందమామ

సిడ్నీ: పదేసి పూలేసి సందమామ - పది జాము లాయె సందమామ

తెలంగాణ: తీగె తీగెల బిందె సందమామ - రాగి తీగెల బిందె సందమామ

సిడ్నీ: సిడ్నీల బతుకమ్మల ఆట సందమామ - నేను శివుడికి చూప సందమామ

తెలంగాణ: శివపూజ యాళ్ళాయె సందమామ - శివుడు రాకపాయె సందమామ

సిడ్నీ: మీకు శివుడొచ్చే యాళ్ళాయె సందమామ - శివుడు సిడ్నీల వుండు సందమామ

❖❖❖❖❖



❖❖❖❖❖

# దీపావళి



దీపావళి పండుగ ప్రతి ఏడాది ఆశ్వీయుజ మాసంలో వచ్చే పండుగ. నరకాసురుడిని సత్యభామ వధించిన నాడే దీపావళి పండుగు వచ్చింది. ఈ పండుగను పిల్లల నుండి పెద్దల వరకు ఎంతో ఆనందగా జరుపుకుంటారు.

పూర్వం హిరణ్యాక్షుడు అనే రాక్షసుడు భూమిని సముద్రజలాలోనికి పడవేస్తాడు. అప్పుడు విష్ణుమూర్తి వరాహావతరమెత్తి హిరణ్యాక్షుడిని సంహరించి భూమిని ఉద్దరిస్తాడు. ఆ సమయంలో వారికి ఓ పుత్రుడు జన్మిస్తాడు. ఆ పుత్రుని చూసి, నిషిద్ధకాలమైన సంధ్యా సంయములో కలవటము వలన కలిగిన పుత్రుడు కాబట్టి ఇతనిలో రాక్షసలక్షణాలు వచ్చాయని విష్ణుమూర్తి భూదేవికి చెపుతాడు.

ఆ మాటలకు బాధ పడిన భూదేవి ఎప్పటికైనా విష్ణుమూర్తే తన బిడ్డను సంహరిస్తాడు అని భయపడి తన బిడ్డకు రక్షణ ప్రసాదించమని వరాన్ని కోరుతుంది. అందుకు విష్ణుమూర్తి అంగీకరించి, కన్నతల్లి చేతుల్లోనే ఇతనికి మరణం ఉందని హెచ్చరించి వెళ్లిపోతాడు. ఏ తల్లి తన బిడ్డను చంపుకోదని భావించిన భూదేవి ఎంతో సంతోషిస్తుంది.

జనకమహారాజు పర్యవేక్షణలో నరకాసురుడు పెరిగి ఎంతో శక్తివంతుడుగా మారతాడు. పెరిగి పెద్దవాడైన తరువాత నరకుడు కామాఖ్యను రాజధానిగా చేసుకొని ప్రాగ్జ్యోతిష్యపురము అనే రాజ్యాన్ని పరిపాలిస్తుంటాడు. కామాఖ్యలోని అమ్మవారిని తల్లిలాగ భావిస్తూ చక్కగా పూజచేసేవాడు. తన రాజ్యంలోని ప్రజలందరిని ఎంతో చక్కగా పరిపాలించేవాడు. ఈ విధముగా కొన్ని యుగాలు గడిసిపోయాయి.

ద్వాపరయుగంలో అతనికి పక్క రాజ్యమైన శోణితపురముకు రాజైన బాణాసురునితో స్నేహం ఏర్పడింది. బాణాసురుడు స్త్రీలను తల్లిలాగ భావించడాన్ని నిరసించేవాడు. అతని దృష్టిలో స్త్రీ ఒక భోగవస్తువంటాడు. ఈ ప్రభావం చేత నరకాసురుడు మెల్లగా అమ్మవారి పూజ ఆపేశాడు. ప్రపంచంలోని ఇతర రాజ్యాల మీద దండయాత్ర చేసి ఆయా రాజ్యాలలోని రాజకుమార్తెలందరిని బలవంతముగా ఎత్తుకొచ్చి తన రాజ్యంలో బంధించి వివాహమాడదలిచాడు.

ఆ విధంగా అహంకారముతో ప్రవర్తిస్తున్న నరకాసురుడు ఒకసారి స్వర్గం మీద కూడా దండయాత్ర చేసి కన్నతల్లి అయిన అదితి మాత చెవికుండలాలను తస్కరించి దేవతలను, దేవమాతను అవమానపరుస్తాడు. అప్పుడు దేవతలు విష్ణుమూర్తి అవతారమయిన శ్రీకృష్ణుని వద్దకు వెళ్ళి నరకుని సంహరించమని ప్రార్థిస్తారు.

అదే సమయంలో భూదేవి సత్యభామ రూపంలో అవతరించి శ్రీకృష్ణుని వివాహమాడుతుంది. కానీ ఆమెకు పూర్వపు సంఘటనలు ఏవీ గుర్తులేవు. ఆ సత్యభామ దేవి నేను కూడా మీతోపాటు యుద్ధానికి వస్తానని శ్రీకృష్ణుడిని అడుగుతుంది. దానికి సమ్మతించిన శ్రీకృష్ణుడు సత్యభామతో కలసి అశ్వసైన్యంతో ప్రాగ్జ్యోతిష్యపురము వెళతాడు.

అక్కడ శ్రీ కృష్ణుడికి నరకాసురునికి మధ్య ఘోర యుద్ధము జరుగుతుంది. కాని విష్ణుమూర్తి ఇచ్చిన వరప్రభావం వలన నరకుడిని సంహరించుట సాధ్యపడలేదు. అందువలన శ్రీకృష్ణుడు యుద్ధమధ్యలో మూర్ఛపోయినట్లు నటిస్తాడు. కళ్ళముందు భర్త మూర్ఛపోవటము చూసిన సత్యభామదేవి వెంటనే, విల్లు ధరించి తన పుత్రుడైన నరకాసురనమీదకు బాణం వేస్తుంది.

అప్పుడు నరకాసురుడు తల్లి చేతులతో మరణిస్తాడు. బంధింప బడిన రాకుమార్తెలు మమ్ములనందరిని నీవే వివాహమాడమని ప్రార్థిస్తారు. దానికి సమ్మతించిన శ్రీకృష్ణుడు వారిని అందరినీ వివాహమాడుతాడు.

ఈ విధంగా నరకుడు చనిపోయిన రోజుని నరకచతుర్దశి అంటారు. ఈ రోజు ప్రతి సంవత్సరం ఆశ్వీజమాసం కృష్ణ చతుర్దశి రోజు వస్తుంది. ఆ రోజునా నరకాసురుని బొమ్మలు తయారు చేసి కాల్చివేస్తారు. ఆ తరువాత రోజు, అంటే ఆశ్వీజమాస అమావాస్య నాడు దీపావళి పండుగ జరుపుకుంటారు.






Venkat Kantipudi, B.Com, MPA, FIPA, FTIA
HOME LOANS
INVESTMENT & SMSF LOANS
TAX RETURNS & ACCOUNTING
Mortagage Broker & Tax Agent
Suite 11/55 Phillip St, Parramatta, NSW
Phone: 02 9633 2536 Mob: 0421 374 365
Email: venkat@associatedaccounting.com.au


BIRYANI HOUSE
PARADISE
Biryani House
BIRYANI HOUSE
14 George Street North Strathfield
Open 7 Days for Lunch and Dinner
Call us : 0297635282

❖❖❖❖❖


దీపావళి
శుభాకాంక్షలు

❖❖❖❖❖

## సిడ్నీ అన్నమయ్య బృంద జ్ఞాన యజ్ఞము

**డా. ఉషా శ్రీదేవి కరుణాకర్, సిడ్నీ**



‘**సిరి తొడ పై నిడి శ్రీ నరసిం హుడు**’ దయాళుడై ‘**వరములు గుప్పించి**’ ప్రేమతో సి
డ్నీ నగర సంగీత సాహిత్య కళాపిపాసుల **ని’ధి నిధానమై**’ ‘**శరణాగత పారిజాతమై** ‘ మెరసె.
‘**అదివో అల్లదివో**’ యని గొంతెత్తి మ్రొక్కు మనబోటి ‘**దీనుల పాలి కల్పతరువై**’ , ఉ
న్నతాశయములకూపిరి నిచ్చి **కొలువై** భక్త సులభుడవై సరిగ **సరిగ**
**మ పదనిస**లు పాడుటకు నిత్య సంకల్పమిచ్చి **కరుణాకరమై**న దివ్య నాదమై తి
య్యని ' **పలుకుతేనెల తల్లి** తో విరాజమానమై , శోభాయమాన ఘన కిరణ
బృందావనమై , శ్రీ రాగమై '**యెండ గాని నీడ గాని యేమైన గాని**' సదా ప్రోచి పాలించి మన బృం
ద సభ్యులకందరికీ ఈ ‘**జ్ఞాన యజ్ఞము**’న సుస్వర ‘**సంగీతసామ్రాజ్య సేవాగుణ తత్పరత**’నివ్వు
**అన్నమ య్య!!**

❖❖❖❖❖



తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని

2TripleO

తెలుగువాణి

FM 98.5 MHz
DAB 2000 Languages
*Telugu Association, Sydney*

08:00 - 10:00 AM Sydney Time on Sat
02:30 - 04:30 AM India time
16:00 - 18:00 Hrs New York Time (Day -1 or Fri)
[ For India/US +1 Hour during Australia Winter Time]

Listen to Radio on 2TripleO FM 98.5 or DAB 985 or

You can also listen on PC/ internet, the URL is:
https://2tripleo.com.au/en-au/
http://s7.viastreaming.net/8500/m/

The program can also be listened over phone-audio by dialling: **+61 2 8080 5650**

via **TuneIn** App on **Android | iPhone**

**తెలుగువాణి – ఆస్ట్రేలియా స్వరవాహిని**
**2TripleO FM98.5 MHz**
**DAB 985**
**Saturdays 08:00 – 10:00AM Sydney Time**

27 సంవత్సరాలుగా సిడ్నీ తెలుగువారిని ప్రతి శనివారం ఉదయం 08:00 - 10:00 గంటల వరకు, మంచి మంచి అంశాలతో అలరిస్తూ, 25 ప్రసారకుల స్వచ్ఛంధ సేవలతో రేడియో కార్యక్రమాలను అందిస్తున్న తెలుగువాణి కార్యక్రమాలను
2TripleO FM 98.5 అలవరసాలపై
**వినండి. వినిపించండి. వింటూ ఉండండి.**
ప్రసారకులుగా కార్యక్రమాలు అందించాలనే ఆసక్తి ఉన్నవారు;
కారక్రమాలకు ఆర్ధికంగా ప్రోత్సాహం అందించ తలచుకున్నవారు;
వ్యాపార ప్రకటనలను ఇవ్వదలచుకొన్నవారు;
మా కార్యక్రమాలపై అభిప్రాయాలను తెలియచేయాలనుకొనేవారు – సంప్రదించండి:

శ్రీ సారధి మోటమఱ్ఱి, 0430 022 130 or vani@sydneytelugu.org

**https://www.facebook.com/TeluguVaniSydney**


❖❖❖❖❖


www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003


❖❖❖❖❖


Swagath
Biryani House
(02) 8810 6690
http://www.swagath.com.au
46 Station Street
Wentworthville
NSW 2145

❖❖❖❖❖


SREENIVAS KUCHI
Registered Tax Agent & Accountant
VINS
Taxation Services
Level 1, Suite 37
48-50 George Street
Parramatta NSW 2150
O: (02) 9893 7877
M: 0413 362 797
F: (02) 9893 9566
Email: kuchi@vinstax.com
www.vinstaxation.com.au


TaxNET
AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti
Regd. Tax Agent
Ph: 9746 5858 Fax: 9746 5865
Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au

❖❖❖❖❖

# దేవుళ్ళకూ తప్పలేదు!

శ్రీ పెయ్యేటి రంగారావు, హైదరాబాద్

దేవుళ్ళయినా పరిస్థితులకి తలలు ఒగ్గవలసిందే! ఒక్కొక్కసారి అటక ఎక్కుతారు, ఒక్కొక్కసారి అల్మారాల్లో దాక్కుంటారు. ఒక్కొక్కసారి గట్టెక్కుతారు!!

సీతమ్మగారి మనవడు గురుదత్త మహా గడుగ్గాయి. కొద్దిగా ఈ మధ్యనే నడక వచ్చింది. దాంతో ఇల్లు పీకి పందిరేస్తున్నాడు. పొద్దున్న లేవగానే సీతమ్మగారి కోడలు సీతాలక్ష్మి పొందికగా మంచం మీద దుప్పటి చక్కగా సరిచేస్తుంది. ఆవిడ స్నానం చేసి బొట్టు పెట్టుకోవడానికి పడకగదిలోకి వచ్చేసరికి మంచం మీద దుప్పటి నేల మీద పొరాడుతూ వుంటుంది. తల దువ్వుకుందామంటే దువ్వెన కనబడదు. తెగ వెతికేస్తుంటే దత్తు గాడి తలలో కనిపిస్తుంది. టేబులు వాడికందదు కదా, దువ్వెన ఎలా తీసాడు అని పరిశోధిస్తే, టేబులు దగ్గర తను పడకకుర్చీ దగ్గర పెట్టుకున్న చిన్న స్టూలు కనిపిస్తుంది. వాడు దాన్ని జరుపుకుంటూ టేబులు దగ్గిరకి తీసికెళ్ళి వుంటాడని, దాని మీదకెక్కి టేబులు మీదున్న దువ్వెన తీసేసి వుంటాడని అర్థమవుతుంది. అంతేకాదు, అక్కడ సీసాల్లో వున్న స్నో, పౌడర్లలో సగభాగం వాడి మొహాన్న పూయబడి వుంటుంది. ఇంకా వాడి ముస్తాబు పూర్తి అవదు. కుంకుమతో నిలువుబొట్టు మందంగా దిద్దుకుని శ్రీమహావిష్ణువులా దర్శనమిస్తాడు!

అక్కడితో వాడి అల్లరి ఆగుతే బాగానే వుండును. కాని బామ్మగారి భరతం పట్టందే వాడికి తృప్తి కలగదు.

సీతమ్మగారి దేవుడి గదిలోకి వెళ్ళి, అక్కడి దేవుళ్ళ పటాలన్నీ ఈడ్చుకుంటూ తీసుకువచ్చి, విష్ణుమూర్తిని హాలులో ఒక మూల కూర్చోబెడతాడు. శివుడిని తీసుకువెళ్ళి పడకగదిలో మంచం మీద పడుకోబెడతాడు. ఆంజనేయస్వామిని వంటింట్లో పోపులపెట్టి మీద కూర్చోబెడతాడు. ఇది రోజూ జరుగుతున్న దత్తభాగవతం.

వాడి బాధ పడలేక సీతమ్మగారు దేవుళ్ళందర్నీ టేబులు మీద సర్దుకుంది. ఐనా వాడు వదలడు. చిన్నస్టూలు జరుపుకుంటూ తీసుకుపోయి మళ్ళీ దేవుళ్ళందర్నీ కిడ్నాప్ చేసేస్తూ వుంటాడు.

ఆవిడ దేవుడి గదిలోంచి గావుకేకలు పెడుతూ వుంటుంది. 'ఏమేవ్ సీతా! ఇవాళ దత్తబాబు నా శివుడ్ని ఎత్తుకుపోయాడే! అయ్యో, అయ్యో! శుక్కురారం పూటా లక్ష్మీదేవి ఏమయిపోయిందే? ఇంక నేనీ పూజలు, పునస్కారాలకి మంగళం పాడక తప్పదేమోనే తల్లీ! ఐనా పూజ చేసుకోకుండా కాఫీ కూడా తాగను కదే? నేనేం చేతునురా శ్రీరామచంద్రా!'

ఆవిడ కేకలు వింటూ ఆ శ్రీరామచంద్రుడి, ఆ శివుడి అవతారమే అయిన గురుదత్త చిద్విలాసంగా నవ్వుతూ నిల్చుంటాడు.

ఇంక తప్పనిసరయి సీతమ్మగారు శ్రీమన్నారాయణుడిని లక్ష్మీసమేతంగాను, పరమశివుడ్ని పార్వతీసమేతంగాను, పాపం ఆంజనేయస్వామి బ్రహ్మచారి కనక ఒంటరిగాను మొత్తం అందరు దేవుళ్ళని అటక ఎక్కించేసి, తాను కుర్చీలో కూర్చుని జపం ముగించుకుని వాళ్ళకి అలాగే సైగలతో ధూపదీప నైవేద్యాలు కానిచ్చేస్తుంది. ఆ విధంగా సీతమ్మగారి ఇంట్లో దేవుళ్ళందరూ అటక ఎక్కేసారు పాపం!

ఇక సుబ్బలక్ష్మిగారి ఇంటికి వెడదాం.

పాపం సుబ్బలక్ష్మి గారు తమ స్వగ్రామంలో 800 గజాల స్థలంలో కట్టబడిన లంకంత కొంపలో వుండేవారు. వారి ఇంటిలో ప్రత్యేకించి విశాలమైన దేవుడి గది వుంది. ఆ గదిని ఆవిడ చాలా మనోహరంగా అలంకరించుకున్నారు. రోజు పొద్దున్న స్నానం చేయగానే దేవుడి గదిలోకి వెళ్ళి నిష్టగా రెండుగంటలు జపం చేసుకునే వారు. శుక్రవారం అయితే సాయంత్రం కూడా రెండుగంటలు పూజ చేసుకునేవారు. కాని వారి అబ్బాయికి ఈ మధ్యనే పూనేకి బదిలీ అయింది. ఆయన బలవంతం మీద సుబ్బలక్ష్మిగారు కూడా పూనే వెళిపోయారు. అక్కడ ఒక అపార్ట్ మెంట్ లోని పదవ అంతస్థులోని ట్రిబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ లో వారి మకాం. మూడు విశాలమైన పడకగదులు, హాలు, కిచెన్. అంతే. ఆ అపార్ట్ మెంట్ లో దేవుడి గది లేదు. అందుకని గత్యంతరం లేక సుబ్బలక్ష్మిగారు హాలులోని ఈశాన్యం మూలలో చిన్న అల్మారా పెట్టించుకుని అందులో దేవుళ్ళందరినీ బంధించి తాళం వేసేసారు. రోజు పొద్దున్న స్నానం కాగానే ఆ అల్మారా తెరిచి కరెంటు దీపారాధన చేసి, కరెంటు అగరువత్తులు వెలిగించి, దణ్ణం పెట్టుకుని రెండు అరటిపళ్ళు, ఇవి మాత్రం నిజమైనవే, నైవేద్యం పెట్టి, మళ్ళీ ఆ అల్మారాకి తాళం వేసేస్తారు. ఎందుకంటే అడ్డమైన వాళ్ళూ (పొట్టిగా, లావుగా, పొణకంత బొజ్జతో వున్న వాళ్ళు), నిలువైన వాళ్ళూ, (సన్నగా పొడుగ్గా, గట్టిగా గాలి వీస్తే పడిపోయేలా వుండేవాళ్ళు), ఎంతమందో రోజు హాలులోకి చెప్పులతోనే వచ్చి కూర్చుంటూ వుంటారు. అందుకని సుబ్బలక్ష్మిగారికి దేవుళ్ళని అల్మారాలో పెట్టి బంధించక తప్పలేదు.

ఇక జానకమ్మగారి ఇంట్లో పరిస్థితి చూద్దాం. వారు వుంటున్నది మహానగరం ఐన హైదరాబాద్ లోనే. కాని వారిది ఇండిపెండెంట్ హౌస్. అందులో సెపరేట్‌గా విశాలమైన దేవుడిగది వుంది. అందుకని అవిడకు ఏ విధమైన ఇబ్బంది లేదు. వచ్చిన చిక్కల్లా ఆవిడ వయసుతోనే. ఆవిడకు డెబ్బయి సంవత్సరాలు. భారీకాయం. ఆవిడ పాపం నేల మీద కూర్చోలేదు. అందుకని ఒక విశాలమైన కుర్చీ చేయించుకుని దేవుడి గదిలో వేయించుకుంది. ఐతే తను దర్జాగా సింహాసనం లాంటి కుర్చీలో కూర్చుని, దేవుళ్ళని పీటలు వేసి నేలబారుగా కూర్చోపెట్టడానికి ధర్మశాస్త్రం ఒప్పుకోదు కదా? పైగా... పూజ చేస్తూ, తనేదో దేవుళ్ళని ఆశీర్వదిస్తున్నట్లు, వారి మీద అక్షింతలు చల్లితే ఏం బాగుంటుంది? తనకన్నా దేవుళ్ళని కొంచెం ఎత్తులో కూర్చోపెట్టాలి. అందుకని పాలరాతితో ఒక ఎత్తైన గట్టు కట్టించి, దేవుళ్ళందరినీ గట్టెక్కించింది.

ఎవరైనా దేవుడిని 'హే పరంధామా! నన్నీ కష్టాలనించి గట్టెక్కించవయ్యా.' అని ప్రార్థిస్తారు. కాని జానకమ్మగారు మాత్రం ఆ దేవుళ్ళనే గట్టెక్కించేసింది.

ఈ విధంగా సర్వాంతర్యాములైన దేవుళ్ళు పరిస్థితులకి తలలొగ్గి, కొందరిళ్ళలో అటకలెక్కారు, కొందరిళ్ళలో అల్మారాలలో దాక్కున్నారు, కొందరిళ్ళలో భక్తులని గట్టెక్కించే ఆలోచనలు విరమించుకుని తామే గట్టెక్కేసారు!

చూసారా, పాపం? దేవుళ్ళకూ ఈ ఇబ్బందులు తప్పలేదు!

❖❖❖❖❖




❖❖❖❖❖

# పసుపు ప్రాముఖ్యత



హిందువుల పండుగలలో పసుపు ఎంతో ప్రముఖ పాత్ర వహిస్తుంది. ముఖ్యంగా పూజ ప్రారంభించేముందు, పసుపుతో వినాయకుడిని చేసి పూజిస్తారు. ఇంటికి వచ్చిన ముత్తయిదువులకు కుంకుమతో పాటు పసుపు కూడా ఇస్తారు. పేరంటంలో మహిళల అరికాళ్ళకు పసుపు రాస్తారు. పెళ్ళిళ్ళలో వధూవరుల పాదాలకు పసుపు,పారాణి కలిపి రాస్తారు. ఇంతే కాదు.
భారతీయ స్త్రీలకు పసుపు అంటే ఎంత ఇష్టమో తెలియంది కాదు. కూరలో కాస్త రుచి కావాలన్నా, మొహం కాంతిగా ఉండాలన్నా, చర్మం ఆరోగ్యంగా ఉండాలన్నా.... ఆఖరికి కొత్త బట్టలు వేసుకోవాలన్నా చిటికెడు పసుపు లేనిదే పని జరగదు. పసుపులో ఉండే ఔషధగుణాల వల్లే మన సంప్రదాయంలో దానికి అంత ప్రాముఖ్యత అంటారు.
భగవంతునికి నైవేద్యంగా సమర్పించే పులిహోరకి పసుపే అలంకారము. చిటికెడు పసుపు దేనిలో వేసినా చక్కని రంగు కనులకు విందుగా ఉంటుంది.
పసుపుకి ఉండే ఔషధి గుణాల గురించి ప్రత్యేకించి చెప్పుకోనవసరం లేదు. ఓ నాలుగు గ్రాముల పసుపు నోట్లో పడితే జీర్ణాశయం దగ్గర నుంచి గుండె వరకు మన ఒంట్లో అవయవాలన్నీ ఆరోగ్యంగా ఉంటాయని చెబుతారు. కేన్సర్ ని నిరోధించడంలోనూ పసుపు ప్రభావం గురించి ఎప్పటి నుంచో పరిశోధనలు జరుగుతున్నాయి.
పసుపు అనేది ఆసియాలో వేలాది సంవత్సరాలుగా ఉపయోగించబడుతుంది.పసుపుని ఆయుర్వేదంలో, సాంప్రదాయ చైనీస్ ఔషధంలో, సిద్ధ ఔషధం మరియు యునానిలో ప్రధాన భాగంగా ఉపయోగపడుతుంది.
ఇది వేల సంవత్సరాలపాటు భారతీయ మరియు చైనీస్ వైద్యాలలో శక్తివంతమైన రోగనిరోధక ఏజెంట్గా ఉపయోగించబడింది.
పసుపు క్యాన్సర్ మరియు మధుమేహం, ఆర్థరైటిస్ వంటి పెద్ద వ్యాధులు నిరోధించడానికి సహాయపడుతుంది. అల్జీమర్స్ మరియు నిరాశ వంటి కొన్ని మెదడు పరిస్థితులు చికిత్సలో కూడా సహాయపడుతుంది. పసుపు నీరు కూడా వివిధ మార్గాల్లో సహాయపడుతుంది.

శుద్ధమైన నీరుని ఒక గ్లాసులోనికి తీసుకుని అందులో చిటికెడు పసుపు మరియు తేనె వేసుకుని ఉదయం ఈ మిశ్రమాన్ని తాగడం వలన ఆరోగ్యకరమైన ప్రయోజనాలున్నాయి మరియు దీర్ఘకాలంలో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవచ్చు.

పసుపును భారతీయ వంటకాల్లో విస్తృతంగా ఉపయోగిస్తారు.

పసుపు ఒక శక్తివంతమైన సమ్మేళనం, శరీరంలో మంట తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ ఫౌండేషన్ ప్రకారం, పసుపులో ఉండే కర్క్యుమిన్ ఆర్థరైటిస్ చికిత్సలో సహాయపడుతుంది. రోగనిరోధక వ్యవస్థ యొక్క ప్రతిస్పందనలను మార్పు చేస్తుంది. ఇబూప్రోఫెన్ లేదా ఆస్పిరిన్ మాదిరిగా కాకుండా, పసుపు పనితీరు సురక్షితంగా మరియు సహజంగా ఉంటుంది ఇటీవల అధ్యయనంలో, ఆస్టియో ఆర్థరైటిస్ రోగులు 200 మిల్లీగ్రాముల పసుపును రోజు జోడించడం వలన నొప్పి తగ్గింది. దగ్గు లేదా ఫ్లూ ను వస్తే, వెచ్చని పాలు ఒక గ్లాసులో ఒక టీస్పూన్ పసుపు మిశ్రమాన్ని కలపడం ద్వారా మరియు రోజుకు ఒకసారి త్రాగడం ద్వారా మీరు మెరుగైన అనుభూతి పొందవచ్చు.

**మెరుగైన అందము కొరకు పసుపు ఉపయోగాలు:**

**మొటిమల నివారణకు:**

రెండు చెంచాల ముల్తానీ మట్టిలో పావుచెంచా పసుపు, అరచెంచా తేనె, కొద్దిగా రోజ్‌వాటర్ కలపాలి. దీన్ని ముఖానికి పూతలా వేసుకుని కాసేపయ్యాక కడిగేయాలి. వారానికి రెండు సార్లు ఈ పూతను వేసుకుంటే ఎంతో ప్రయోజనం ఉంటుంది.

**కళ్లనలుపు తగ్గేలా:**

మీగడ లో చిటికెడు పసుపు వేసుకుని కళ్ల చుట్టూ మర్దన చేసుకోవాలి. రెండు నిమిషాలయ్యాక తుడిచేసుకోవాలి. ఇలా రోజు చేస్తుంటే కళ్ల చుట్టూ ఉండే నలుపు తగ్గి, అక్కడి చర్మం ప్రకాశవంతంగా మారుతుంది.

పసుపు టీ తయారీ విధానం -

ఇప్పుడు పసుపు టీ ని ఎలా తయారు చేసుకోవాలో తెల్సుకుందాం.

రెండు కప్పుల నీటిని తీసుకోండి. ఆ నీటి ని ఒక గిన్నెలో పోసి స్టవ్ మీద పెట్టి వేడి చేయండి. – పసుపు పొడిని వేయాలి. ఇక వేడి నీటిలో పసుపు వేసిన తర్వాత గిన్నెపై మూత మూసి 2 నుంచి 3 నిమిషాల పాటు మరిగించండి. తర్వాత స్టవ్ ను ఆపేయాలి, గిన్నెను దించండి. అందులోని నీటిని ఒక గ్లాస్ లోకి తెసుకుని అందులో ఒక టేబుల్ స్పూన్ తేనె, చిటికెడు మిరియాల పొడి కలపండి. ఇక పసుపుతో తయారు చేసిన టీ రెడీ అయిపోయింది. ఇలా తయారు చేసుకునే మిశ్రమాన్నిరోజు ఆహారం తీసే ముందు తాగుతూ ఉండండి. పసుపు టీ వల్ల వచ్చే ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఈ కింద ఇచ్చిన విధంగా చాలా వాటికి పసుపు టీ ఉపయోగపడుతుంది.

- కొలెస్ట్రాల్ లెవెల్స్ ను తగ్గిస్తుంది.
- ఇర్రిటేబుల్ బోవెల్ సిండ్రోమ్ కు మంచి పరిష్కారం.
- ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.
- రోగనిరోధకత పెరుగుతుంది.


SIRI SAMPADA'S
TELUGU VOICE OF AUSTRALIA
WHY INVEST WITH US ?
Duplex villas starting at just ₹34.99lakhs
Located right next to a 1000 acre Green Special Economic Zone On Hyderabad - Bangalore NH 44
Assured monthly returns Upto ₹15000 a month
THE WHITE VILLAS
JADCHERLA
+91 98854 54012 - +91 9908502222
SIRI SAMPADA
Trust . Innovation . Tradition
www.sirisampada.com
In Association With
Telugu Association Sydney

# పాట నేర్చుకుందామా/పాడుకుందామా

చిత్రం : సప్తపది (1981)

సంగీతం : కె.వి.మహాదేవన్

రచన : వేటూరి సుందర రామమూర్తి

గానం : ఎస్.పి.బాల సుబ్రహ్మణ్యం, పి.సుశీల

ఓంకార పంజర శుకీం
ఉపనిషదుద్యానకేళి కలకంఠీమ్
ఆగమ విపిన మయూరీం
ఆర్యాం అంతర్విభావయేత్ గౌరీం

అఖిలాండేశ్వరి చాముండేశ్వరి పాలయమాం గౌరీ
పరిపాలయమాం గౌరి
అఖిలాండేశ్వరి చాముండేశ్వరి పాలయమాం గౌరీ
పరిపాలయమాం గౌరి
శుభగాత్రి గిరిరాజ పుత్రి అభినేత్రి శర్వార్ధ గాత్రి
శుభగాత్రి గిరిరాజ పుత్రి అభినేత్రి శర్వార్ధ గాత్రి
సర్వార్థ సంధాత్రి జగదేక జనయిత్రి చంద్రప్రభా ధవళకీర్తి
సర్వార్థ సంధాత్రి జగదేక జనయిత్రి చంద్రప్రభా ధవళకీర్తి
చతుర్బాహు సమ్రక్షిత శిక్షిత చతుర్దశాంతర భువన పాలిని
కుంకుమ రాగ శోభిని కుసుమ బాణ సన్శోభిని
మౌన సుహాసిని గాన వినోదిని భగవతి పార్వతి దేవీ

శ్రీహరి ప్రణయాంబురాసి శ్రీపాద విచలిత క్షీరాంబురాసి
శ్రీహరి ప్రణయాంబురాసి శ్రీపాద విచలిత క్షీరాంబురాసి
శ్రీపీట సంవర్ధిని ఢోలాసుర మర్ధిని
శ్రీపీట సంవర్ధిని ఢోలాసుర మర్ధిని
ధనలక్ష్మి ధాన్యలక్ష్మి ధైర్యలక్ష్మి విజయలక్ష్మి
ధనలక్ష్మి ధాన్యలక్ష్మి ధైర్యలక్ష్మి విజయలక్ష్మి
ఆదిలక్ష్మి విద్యాలక్ష్మి గజలక్ష్మి సంతానలక్ష్మి
సకలభోగ సౌభాగ్యలక్ష్మి శ్రీ మహాలక్ష్మి దేవీ

ఇందువదనే కుందరదనే వీణాపుస్తక ధారినే
ఇందువదనే కుందరదనే వీణాపుస్తక ధారినే
శుకశౌనకాది వ్యాసవాల్మీకి మునిజన పూజిత శుభచరణే
శుకశౌనకాది వ్యాసవాల్మీకి మునిజన పూజిత శుభచరణే
సరస సాహిత్య స్వరస సంగీత స్తనయుగళే
సరస సాహిత్య స్వరస సంగీత స్తనయుగళే
వరదే అక్షర రూపిణే శారదే దేవీ

వింధ్యాచవీ వాసినే యోగసంధ్యా సముద్భాసినే

సిష్వాస నస్తాయినే దుష్టపరరష్టక్రియా శాలినే

విష్ణుప్రియే సర్వలోకప్రియే శర్వనామప్రియే ధర్మసమరప్రియే

హే బ్రహ్మచారిణి దుష్కర్మవారిణి

హే విలంబిత కేశ పాశినే

మహిష మర్దన శీల మహిత గర్జన లోల

భయత నర్తన కేళికే కాళికే

దుర్గమాగమదుర్గ వాసినే దుర్గే దేవీ

https://www.youtube.com/watch?v=RBIG7W5UI3k&lc=UgjcouCUTUS8S3gCoAEC

❖❖❖❖❖




❖❖❖❖❖

# జీవ వైవిధ్యము మరియు భాషా వైవిధ్యత సంబంధము- మాతృ భాషలను కాపాడుకోవల్సిన అవసరం

**శ్రీ శనగవరపు ఉమామహేశ్, మెల్ బోర్న్**

భాషా వైవిధ్యత అనేది జీవ వైవిధ్యము పైన నిజంగా ప్రభావం చూపుతుందా? అవునంటున్నారు పరిశోధకులు.
ఆ పరిశోధనల్లో తేల్చిన విషయము, భాషలకు జీవన వైవిధ్యానికి ఉన్న ప్రగాఢ బంధము. ఈ పరిశోధనలో భాగంగా 6,900 ప్రపంచ భాషలు విస్తరించిన ప్రాంతాలు మరియు ఆ ప్రాంతాల్లో ఉన్న జీవ వైవిధ్యమును కూలంకషంగా అధ్యయనము చేయడము జరిగినది. ఈ పరిశోధన ఫలితమేమిటంటే, 50% ప్రపంచ భాషలు కేవలము భారతదేశము, ఇండొనేసియా, పప్వా న్యూ గినియా, ఆస్ట్రేలియా, బ్రజిల్, మెక్సికో, నైజీరియా, కామెరూన్ దేశాల్లో ఉన్నాయి. ఈ ప్రాంతాలు ప్రపంచంలో అధిక జీవరాశి వైవిధ్యత కలిగిన ప్రాంతాలు. ఇక్కడ వివిధ రకాల జంతువులు, పక్షులు, మొక్కలు పదిలంగా ఉన్నాయి.

ఇంకా అనేక పరిశోధనల వలన ఎక్కడైతే భాషలెక్కువ ఉన్నయో అక్కడ జీవరాశి అధికంగా ఉండటము అనే అంశము నిరూపించబడినది.

ప్రస్తుతం జీవ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న అంశం ఏమిటంటే 50 నుంచి 90% ప్రపంచ భాషలు త్వరలో కనుమరుగవుతున్నాయి దీనికి కారణం ఆంగ్లం వంటి భాషలు మాత్రమే నేర్చుకుని వారి యొక్క మాతృభాషను మరిచిపోవడమే. ఉదాహరణకు భిల్లు మరియు బడ్వ తెగలవారు మూలికా వైద్యంలో భాగంగా ఎనిమిది వేల మొక్కల వివరాలను వందల జంతువుల పక్షుల సమాచారాన్ని మరియు ఖనిజ సంపద యొక్క పేర్లను గుర్తు పెట్టుకోవడం వాటితో సాహచర్యం కలిగి ఉండటం జరుగుతోంది. ఈ ఆదివాసి ప్రపంచంలో ఒక తరం నుంచి మరో తరానికి కేవలం వారి మాతృ భాష రూపంలో ఈ సమాచారం అందించబడుతుంది. ప్రస్తుతం ఈ ఆదివాసి సమాజానికి చెందిన యువతరం వారి మాతృ భాషను విస్మరించి కేవలం ఆంగ్లాన్ని మాత్రమే నేర్చుకోవడం వలన సాంప్రదాయ సమాచారం విస్మరించబడటము వలన కేవలం ఆ భాషే కాక క్రమంగా ఆ ప్రాంతంలోని జీవరాశి కూడా తరగడం ఒక విచిత్రమైన అంశం. పరిశోధకులు ఈ అంశాన్ని కూలంకషంగా పరిశోధించి దీనికి కారణం భాషా వైవిధ్యం తరిగిపోవడం అని నిర్ధారించారు.

కనుక జీవన వైవిధ్యాన్ని కాపాడుకోవాలంటే ఆ భాషా వైవిధ్యాన్ని సరిగ్గా కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఆ భాషకు చెందిన పద సంపదను కాపాడుకోవాలి. దీనికి సరిపోయే ప్రక్రియ మన అక్షరాలు. మన అక్షరాలు ఉపయోగించి ఏమి చెబుతున్నారో అదే వ్రాయటం వీలవుతుంది.



## ఉత్తమపాఠకురాలు స్పందన

సెప్టెంబర్ నెలవాహిని సంపాదకీయంలో గొల్లపూడి విజయగారి ఎడిటోరియల్ చాలా బాగుంది. పండుగలు,పూజలు మన నమ్మకాన్ని పెంచే ఆయుధాలు. ఇది అందరూ ఒప్పుకునే విషయం. వినాయకుడి  విదేశీయానం అద్భుతంగా ఉంది..మరచి పోతున్న తెలుగువారిని మనసారా వేడుకుంటున్న ప్రవాసాంధ్రుల కథనం అద్భుతం గా ఉంది. పెయ్యేటి రంగారావు గారి సహజీవనం లో ఒక చక్కటి మెసేజ్ ఉంది. వంశీ రామరాజు గారి అక్కినేని గుర్తుకొస్తున్నారు గొప్పగా ఉంది.ఒక సేవా మహాత్మ కి ఒక సేవా మూర్తి ఎలా సహకరించారో చదువుతుంటే చాలా ఆశ్చర్యం కలిగించింది. రామరాజు గారు మీరు చాలా అదృష్టవంతులు.

శ్రీమతి షామీర్ జానకీ దేవి

హైదరాబాద్.

### "సహజీవనం" కథానికకు వచ్చిన స్పందనలు:

- చాలా చాలా చాలా బావుంది, చక్కని రచన.చదువుతుంటేనే మనసు కు హత్తుకునేలా ఉంది. వ్రాసిన శ్రీ పెయ్యేటి రంగారావుగారికి అనేక అభినందనలు- శ్రీమతి సరస్వతి ఉప్పలపాటి
- ముగింపు చాలా బాగుందండి. ఒక మంచి పుస్తకం, మంచివారి సహవాసం మనలో చాలా ప్రేరణ కలిగిస్తాయి. అభినందనలు మీకు -  శ్రీమతి సీత భాగ్యలక్ష్మి
- మీరు వ్రాసిన కథా కథనం చాలా బాగుంది. సంప్రదాయాలకు ప్రాధాన్యత ఇస్తూ రాసారు. విదేశాలలో మనవాళ్ళు తలా ఒక పని చేస్తూ ఒకరికొకరు సహాయసహకారాలు అందించుకుంటూ జీవిస్తున్నారు. కానీ ఇక్కడ ఆ పరిస్థితి లేదు. ఆడవాళ్ళే ఇంటిపని పూర్తి గా చేయాలి. మగవాళ్ళ చేతికి అన్ని అందిస్తూ అడుగులకుమడుగులొత్తుతూ ఉండాలి. దీని వల్ల ఆడవారి లో ఫ్రస్ట్రేషన్ మొదలయి ఎక్కువ తక్కువ తేడాలు వస్తున్నాయి. - శ్రీ వనం సంజీవరావు



# పేరులో తికమకలు

శ్రీమతి విజయ గొల్లపూడి, సిడ్నీ

జీవితంలో మనిషికి పేరు ఎంతో ముఖ్యమైనది. పుట్టిననాటినుంచి, గిట్టేవరకు మనిషి పేరుతోనే ఎన్నో సంచలనాలు సృష్టించవచ్చు. చరిత్రపుటలలో తన పేరును పదిలపరుచుకోవచ్చు.

పుట్టిన బిడ్డకు పేరు పెట్టే క్షణం ఒక అమృతపు ఘడియ అనుకోవచ్చు కొంతమంది విషయంలో. మరికొంతమంది విషయంలో అదే శాపం కావచ్చు.

మామూలుగా ఎవరు చేసిన తప్పుకు వారే బాధ్యులు. ఫలితం తప్పు చేసినవారే అనుభవిస్తే, పేరు విషయంలో మాత్రం తల్లిదండ్రులు పుట్టిన బిడ్డకు ఏ పేరైతే పెడతారో, అది బాగున్నా లేకపోయినా, పిల్లలకు మున్ముందు ఆ పేరు నచ్చినా నచ్చకపోయినా, ఆ పెట్టిన పేరుతోనే పిలిపించుకోక తప్పదు మరి.

పెట్టిన పేరు ఒకటైతే, ఇక ఇంట్లో ముద్దు పేర్లతో కూడా పిలుస్తారనుకోండి. బుడుగు, నాని, చిట్టి, చిన్నారి, పొన్నారి, బబ్లూ అని ఇలా ఎన్నెన్నో. ఐతే వచ్చిన చిక్కల్లా పిల్లలు పెద్దయిన తరువాత కూడా పెద్దవాళ్ళు 'పాపా' అని పిలుస్తుండవచ్చు. అపుడే ఇంటికి వచ్చిన అపరిచిత వ్యక్తి, ముద్దులు మూటగట్టే పాప వస్తుందేమో అని భావిస్తే, ఏపుగా ఎదిగిన అమ్మాయి "ఏంటి"? అని చికాకుతో ప్రశ్నిస్తే, చూసే ఆ అపరిచితుడు ముక్కున వేలేసుకోవాల్సిందే మరి.

"మానసా! మానస...... ఏమండీ! ఒకసారి మానసని పిలుస్తారా?"

"అబ్బే! మీనస ఇక్కడ లేదండీ"

'మానస' అనే చక్కటి పేరుకు కొంటె ఆకతాయి ఇచ్చే జవాబు మరి.

సరే, ఇళ్ళు ప్రక్క ప్రక్కనే ఉండి, మనకు అర్ధమయ్యే తెలుగుభాషలో మాటలు వినిపిస్తుంటే ఆత్రంగా వినాలనే కుతూహలం కొందరికి.

ప్రక్కవాటాలోంచి, "భర్తా! భర్తా! ఒరేయ్ భర్తా! నాయనా భర్తా! ఎక్కడ ఉన్నావ్ రా! భర్తా....." అని బిగ్గరగా పిలుస్తుంటే అపుడే ఇంట్లోకి దిగిన చుట్టాలమ్మాయి అడిగింది, "పిన్నీ! ఏంటీ అలా భర్తా, ఒరేయ్ భర్తా అని పిలుస్తోంది ఆవిడ?"

"అదా! అసలైన భర్తను ఎవరూ భర్త అని పిలువరు గానీ, భరత్ అనే పేరును పిలువడానికి వచ్చిన గొడవలే అది."

ఇక రెండో ప్రక్కిట్లోంచి " బాబు కారుతీకు, కారుతీకు... కారుతీకు బాబు...!"

"ఆవిడ చిన్న పిల్లాడిని పట్టుకుని కారు తీయకు, కారుతీయకు అంటుందేమిటీ?"

"అబ్బే! కారు తీయడం కాదు. కార్తీక్ అని పిలవడానికి వచ్చిన తికమక".

తికమక అంటే గుర్తొచ్చింది. చిన్నప్పుడు మా స్కూల్లో అల్లరిభడవ, మాస్టారు పద్యం చెప్పి, తాత్పర్యం రాయమంటే, "రామునితోక పివరుండిట్లనియె", అని రాసాడు మరి. మాస్టారుకి మొదట అర్థం కాక బుర్ర గోక్కుంటే, అది " రామునితో కపివరుండిట్లనియె" అని రాయడానికి వచ్చిన తంటా! అని సవరించారు.

స్నేహితులింటికి వెళ్ళినపుడు, నా స్నేహితుడు "రుచి లేదా! అయ్యో రుచి కోసం నేను రసగుల్లా తెచ్చాను" అంటే అర్థంకాలేదు." ఏంటీ మీరు రుచి కోసం రసగుల్లాలు తింటారా ?" అని అడిగితే తెలిసిన విషయం వాళ్ళ అమ్మాయి పేరు రుచిత అని.

సరే ఇక విదేశాలలో మొదటి పేరు, అనగా ఫస్ట్ నేమ్ కాకుండా చివరి పేరు/ఇంటి పేరు అదే లాస్ట్ నేమ్ /సర్ నేమ్ లకుండే ప్రాధాన్యత మన భారతదేశంలో అంతగా లేదేమో అనిపిస్తుంది. ఎందుకంటే ఇంటిపేరు అనగానే 'అవసరాల' ఇంటిపేరైతే A అని, నడిపల్లి అయితే N ఇలా ఇనీషియల్ మాత్రమే పేరు ముందు రాస్తారు. అదే అలవాటున్న నడిపల్లి అరుణ ఆస్ట్రేలియా లో కూడా తన పూర్తి పేరు (BLOCK letters) లో NARUNA అని రాసింది. ఉద్యోగానికి అప్లికేషన్ పంపిన అరుణకు ఫోన్ కాల్ రానే వచ్చింది.


కెన్ ఐ స్పీక్ టు నరూన?
దానికి సమాధానంగా అరుణ "సారీ నోబడి విత్ దట్ నేమ్. రాంగ్ నంబర్". ఆ సమాధానంతో అరుణకు వచ్చే ఉద్యోగఅవకాశం కాస్తా చేజారిపోయింది.
మరి ఇలా చూస్తే అప్పారావు ఇంటిపేరు కప్పగంతుల ఐతే, KAPPARAO అని రాస్తే, కప్పారావు అని పిలిస్తే పెద్ద గొడవే.

గొడవంటే ఇంకో విషయం. మొన్నీ మధ్య శైలజ చెప్పిన వాళ్ళ ఆయనకు, తనకు మధ్య పేరుతో వచ్చిన గొడవ గుర్తొస్తోంది. వెంకట్ ప్రక్కనే భార్య శైలజ ఉండగా, ఫోనులో "అరె సుధా! ఎప్పుడు వచ్చావ్? నన్ను చూడకుండానే వెళ్ళిపోతావా? మనం కాలేజీలో గడిపిన రోజుల్ని ఎలా మర్చిపోగలను. అన్నిచోట్లకు కలిసి తిరిగాం ఇప్పటికీ నువ్వు నాకు గుర్తొస్తూ ఉంటావు సుధా! నిన్ను కలవడానికి ఇప్పుడే వస్తున్నాను. నువ్వు అక్కడే ఉండు." అని బయలుదేరాడు. విషయం అర్థం కాక ప్రక్కనే ఉన్న భార్యకు మనసులో అనుమానబీజం పడనే పడింది.
అసలు విషయం ఏమంటే, చిన్ననాటి స్నేహితుడు సుధాకర్ ని నిక్ నేమ్ తో ఇప్పటికీ సుధా అని పిలవడం పొరపాటే మరి.

ఏది ఏమైనా, సాంకేతికంగా అభివృద్ధి చెందితున్న ఈ యుగంలో ఇపుడు పుట్టే హైటెక్ బేబీలకు పేరు పెట్టడానికి ఎన్నో వెరైటీ పేర్లతో బేబీ నేమ్ బుక్స్, మరెన్నో వెబ్ సైట్స్ క్రొత్త పేర్లతో వెలువడుతుంటే, పేరు పెట్టడానికి తల్లిదండ్రులకు చిక్కే లేదు కదా!

❖❖❖❖❖




❖❖❖❖❖

## "అమెరికల్యాణోత్సవాలూ – కిర్రు చెప్పుల ఊరేగింపులూ"

శ్రీ వంగూరి చిట్టెన్ రాజు, హ్యూస్టన్,టెక్సస్

సాధారణంగా నాకు ఏమైనా బ్రిలియంట్ ఐడియాలు వచ్చినప్పుడు ముందుగా అసలు ఆ ఆలోచన ఎందుకు వచ్చిందా అని తీవ్రంగా ఆలోచిస్తూ, లోచిస్తూ ఆ హడావుడిలో నాకు వచ్చిన అసలు ఐడియా ఏమిటో మర్చిపోతూ ఉంటాను. అంచేత ఈ సారి అలా మర్చిపోకుండా ఉండడానికి నా ల్యాపు టాపు లోనే ఉన్న
గుర్తుంచుకునే నోటు ప్యాడు" అనే పసుపు రంగు లో అడ్డ గీతలతో ఉన్న చిన్న కంపోజింగ్ పుస్తకంలో "మళ్ళీ పెళ్లి" అని రాసుకుని ఆ ఏర్పాట్లు చేసుకునే ప్రయత్నం మొదలు పెట్టాను. ఈ లోగా నా కొంప ములగనే మునిగింది. కంప్యూటర్ లో ఉన్న ఎందుకో ముచ్చటగా మూడు కొత్త పనులు తలపెట్టిన యడల ఆవిడ సంతసించును కదా అని టీవీ చూస్తూ ఆలోచిస్తూ ఉండగా ఓ గొప్ప ఆలోచన వచ్చింది. వెంటనే "అమెరికాలో పాంకోళ్ళు ఎక్కడ దొరుకును" "పావుకోళ్లు అమెరికాలో అమ్మబడు దుకాణములు", ఇలా...రక రకాలుగా గూగుల్ వారిని, యాహూ వారిని, బింగ్ వారినీ అడిగాను. ఏమీ స్పందన లేకపోయే సరికి "భరతుడు ముందు నెత్తిన పెట్టుకుని తరువాత సింహాసనమున పెట్టి పూజించిన పాద రక్షలు" అని కొట్టాను. ఇక లాభం లేదు అని "కాశీకి పోవునప్పుడు వేసుకుని చెప్పులు" అని కొట్టగానే గూగుల్ లో వంద పేజీలు వచ్చిపడ్డాయి. "యస్. మొత్తానికి పట్టేశాం" అని ఆనందంగా ఆ పేజీలు చూస్తే అవన్నీ "అసెంబ్లీలో చెప్పు తీసిన రోజా", "కాల్ మనీ వ్యాపారి చేతిలో చెప్పు దెబ్బలు తిన్న పోలీసు బలగం" వగైరా వార్తలే కానీ నాకు కావలసిన సమాచారం లేనే లేదు. పోనీ పాంకోళ్ళు దొరక్కపోతే ఆ నాటి మహా రాజులు, ఈ నాటి ఐసిస్ & తాలిబాన్ వాళ్ళు, అమెరికా "యూతు" ఇండియన్స్ లా ఫీలయిపోవడానికి సిల్కు కుర్తాలు, పజామా లు వేసుకుని రికార్డింగ్ డేన్సులు చెయ్యడానికి వేసుకునే చమ్కీ చెప్పులతో సరిపెట్టుకుందాం అనుకున్నాను. నేను అనుకున్న పవిత్రమైన కార్యక్రమానికి బాటా చెప్పులు వాడితే చెప్పుచ్చుకు కొడతారు కదా!

ఇంతకీ నాకొచ్చిన బ్రిలియంట్ కొత్త ఆలోచన ఏమిటంటే....నా నెత్తిన ఏ రాముల వారి చెప్పులో పెట్టుకుని, పట్టు వస్త్రములు కట్టుకుని, నుదుట నిలువుగానో, అడ్డంగానో, ఎందుకైనా మంచిది రెండు రకాల గానో విభూది పెట్టుకుని ఓ వందమంది స్నేహితులని పిలిచి ముందు నేను మా ఇంట్లో ఊరేగితే మా ఆవిడ కోరిక ప్రకారం కొంచెం అయినా పుణ్యం వస్తుంది కదా.

ఈ మధ్యన నాకు అమెరికా టీవీ చూసినప్పుడల్లా ఇండియా వాళ్ళ మీద భలే కోపం వస్తోంది. ఎందుకంటే అమెరికా నల్ల వాళ్ళ సహజ సిద్ధమైన నడకనీ, స్టేప్పులనీ మన సినిమా హీరోలు పేలవంగా అనుకరించి "గొప్ప పెర్ఫార్మెన్స్" అనో "సూపర్" అనో అనేసుకుని మెగా, పవర్, మెగా పవర్, ఆంధ్రా మైకెల్ జాక్సన్, తెలంగాణా జెన్నిఫర్ లోపెజ్ అనీ బిరుదులు ఇచ్చేసుకుంటారు కదా. అలాగే ఎవరూ చూడకుండా ఇంట్లో ఉన్నప్పుడు ఇడ్లీలు, దోశలూ లాగించేసినా ఊళ్ళోకి వెళ్ళినప్పుడు లోకువ అయిపోకుండా కిళ్ళీ కొట్లో కూడా క్యుకుంబర్ సాండ్ విచ్, పిచ్చి పిచ్చి పిజ్జాలు, వెర్రి వెర్రి బర్గర్లు నోట్లో కుక్కేసుకుని అమెరికన్ ఫీలింగ్ తో మైమరిచిపోతారు కదా. అలాంటిది మన రాజకీయం గాళ్ళు పార్టీ గుర్తులు పెట్టుకున్నప్పుడు అమెరికా వాళ్ళ లాగా సరిగ్గా వాళ్ల వ్యక్తిత్వాలకి అతికేటట్టు ఎందుకు పెట్టుకోరూ అనేదే నా ఆక్రోశానికి కారణం. ఎంతో పేలవంగా ఏ నాయకుడూ చచ్చినా తొక్క లేని సైకిలు, సొంతంగా నడప లేని కారు, కరెంట్ లేక తిరగని పంకా, సువాసన లేని కమలం, ఈ రోజుల్లో ఎవడూ వాడని కొడవలి, కనపడిన వాళ్ళ నెత్తిన పెట్టడానికి రెడీగా ఉన్న భస్మాసుర హస్తం ఇలా ఎక్కడా వాళ్ళు చేసే రాజకీయాలకీ వాళ్ళు వాడే గుర్తులకీ ఏమీ సంబంధం ఉండదు. రంగు రంగుల కండువాల భాగోతం కూడా ఉన్నా, ఎన్నికలకి ఇలాంటి అస్తవ్యస్తపు గుర్తులు పెట్టుకుంటే జనాలకి గుర్తు పెట్టుకోవడం కష్టం కదా. అదే మా అమెరికాలో అయితే హాయిగా ఒక పార్టీ గుర్తు గాడిద. మరో పార్టీ గుర్తు ఏనుగు. ఈ గుర్తులు గుర్తుపెట్టుకోడానికి అస్సలు కష్టపడక్కర లేదు. మరో పది పార్టీలు

కూడా ఉన్నాయి కానీ ఆ పార్టీలే ఎవరికీ గుర్తు లేనప్పుడు ఏ గుర్తు అయితేనేం. అప్పటి కీ వాళ్ళ లో కొందరు కూడా రాబందు, పిల్లి లాంటి గుర్తులే వాడతారు.

"అయితే ఏమంటావ్? ఇండియాలో రాజకీయ పార్టీ వాళ్ళు ఇందులో కూడా అమెరికా వాళ్ళని కాపీ కొడుతూ పార్టీ గుర్తులు మార్చుకోవాలంటావా? నీ బోడి సలహా వాళ్లకి అక్కర లేదు" అని కోప్పడింది మా క్వీన్ విక్టోరియా. ఆవిడ అలా కోప్పడిందీ అంటే అది ఖచ్చితంగా ఆడువారి మాటలకూ అర్థాలే వేరులే అని అర్థం కదా! పైగా పరిష్కారం గురించి మాట్లాడకుండా సమస్యని వాళ్ళే కనిపెట్టేసినట్టు ఎత్తి చూపించేసి కాలర్ ఎత్తుకోడానికీ, తమ అభిమాన సాహితీ విమర్శకుల చేత పొగిడించుకోడానికీ నేనేమన్నా "సామాజిక స్పృహ, ఉన్నత ప్రమాణాలతో ప్రపంచాన్ని ఉద్ధరించేస్తున్న" లాంటి గొప్ప రచయితనా? అంచేత నా "బోడి" సలహాలు ఉచితంగానే ఇస్తాను.

నేను అనేది ఏమిటంటే ...ఆ మాట కొస్తే అందరూ కూడా రాజకీయ నాయకుల నుంచి ఆశించేది "చెప్పినది చేసి చూపించాలి" అని కదా!. అలాంటప్పుడు దాన్నే ప్రతిబింబించే పేరే పార్టీలకి ఎన్నికల గుర్తుగా పెట్టుకుంటే సరిగ్గా అతికి, నిశానీలు కూడా ఓటు వెయ్యడానికి ఈజీగా ఉంటుంది కదా! ఉదాహరణకి నేను ఎప్పుడు ఏ తెలుగు టీవీలో వార్తా విశ్లేషణ కార్యక్రమాలు చూసినా అక్కడ విశ్లేషణ తక్కువా, భౌ భౌ అనుకుంటూ పరస్పర దూషణ ఎక్కువా వినపడుతూ ఉంటాయి. దాన్నే "మా మీద బురద జల్లుతున్నారు అని ఒక పార్టీ వారు మరొక పార్టీ వారితో అందరికీ అర్థం అయ్యేలా వారి దినచర్య వారే చెప్పుకుంటారు. అలా చుట్టూ బురద జల్లుకుంటూ మహానందపడిపోయే ఏకైక దైవ సృష్టి ఆది వరాహావతారమే కదా. అంచేత ఒక పార్టీ వారు సింపుల్ గా "పంది" పార్టీ గుర్తుకే ఓటు వెయ్యండీ అనీ..దానికి జవాబుగా ఆ రెండో పార్టీ వారు "ముళ్ళ పంది" పార్టీ యే మా గుర్తు అనీ ప్రచారం చేసుకోవచ్చును. "పందుల పార్టీ, సందు సందులో మందుల పార్టీ, బురద అంటని మాదే మందుల పార్టీ " అని ప్రచార గేయ రచయితలూ, గాయనీ గాయకులూ రెచ్చిపోక పోతే పంది మీద పందెం. అమెరికాలో "గాడిద" గుర్తుగా పెద్ద రిపబ్లికన్ పార్టీయే ఉండగా ఆంధ్రాలో ఆ మాత్రం ఉండకూడదా!

అన్నట్టు మన పవిత్ర భారత దేశంలో అన్ని వృత్తులలోనూ మహిళలు 'రాణి'స్తున్నారు కానీ ఎందుకో ఈ రాజకీయ విశ్లేషకుల డిపార్ట్ మెంట్ లో అస్సలు కనపడరు ఎందుకో. దీని వెనకాల ఏదైనా కుట్ర దాగి ఉందా అని "మహిళా కుతంత్ర కమిషన్" వేస్తేనే కాని తెలియదు. అమెరికాలో అలా కాదు. ఏ చానెల్ తీసుకున్నా మహిళలు ఈ "టాకింగ్ హెడ్స్ లో" భారీ సంఖ్యలోనే ఉంటారు.

ఇక మనకి అమెరికాలో లేని మరో కల్చర్ ఉంది. అదే విగ్రహారాధన. నేను చెప్పే మరో ఉచిత సలహా ఏమిటంటే...ఇప్పటి లాగా ప్రతీ పేట లోనూ గతించిన నాయకుల విగ్రహాలు కాకుండా ఆయా పార్టీ గుర్తులు మాత్రమే విగ్రహాలుగా పెట్టి పండగలకీ, పబ్బాలకే దండ వేసి పూజించాలి. ఓ పేటలో వరాహ విగ్రహం, మరో జంక్షన్ లో గాడిద, ఇంకో చోట కుక్కా ఇలా సకల జంతువుల విగ్రహాలకీ దండలు వేసి ఉంటే అమెరికా అధ్యక్షుడు కానీ, రష్యా ప్రధాని కానీ వచ్చినప్పుడు మన పవిత్ర భారతీయులకి జన్యుప్రాణులూ, పర్యావరణాల మీద ఉన్న ఆసక్తికి, ఆరాధనకీ అబ్బుర పడి ఇంకా ఎక్కువ పెట్టుబడులు పెట్టి ఆ లాభాలు పట్టుకుపోతారు. అలా కాక ఇప్పటి గుర్తులైన సైకిలూ, కారూ, పంకాల విగ్రహాలు పెడితే మనకేదో పిచ్చి అనుకునే ప్రమాదం ఉంది.

అసలు ఈ ఒరిజినల్ ఆలోచనలు ఎందుకు వచ్చాయీ అంటే ప్రస్తుతం అమెరికాలో ఈ ఏడాది ఆఖర్న జరగబోయే అధ్యక్షుల ఎన్నిక జోరు లో నేను రిపబ్లికన్ & డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల ప్రవచనాలు, డిబేట్లు అన్నీ చూస్తున్నాను. అవి చూసినప్పుడల్లా అప్పుడప్పుడు అమెరికా మనవాళ్ళ దగ్గర నుంచి "బురద జల్లడం" లో శిక్షణ పొందితే ఇంకా బావుండును కదా అనిపిస్తుంది. మరో సారి వీళ్ళు కూడా ఏదో సూటూ, బూటూ వేసుకుని దర్జాగా ఉండడంలో తప్ప అర్థం పర్థం లేకుండా మాట్లాడడంలో మనవాళ్ళకి ఏం తీసిపోరు సుమా అనిపిస్తుంది.

ఉదాహరణకి డానల్డ్ ట్రంప్ అనే ఆయన "నేనే కనక అమెరికా అధ్యక్షుడిని అయితే కొన్నాళ్ళ పాటు ముసల్మానులని ఈ దేశంలోకి అడుగుపెట్టనివ్వను" అనీ, "అమెరికా చుట్టూ పెద్ద గోడ కట్టేసి ఆ బిల్లు మెక్సికన్ వాడిచేత కట్టిస్తాను" అనీ అంటూ ఉంటే "ఎవడీ అడ్డ గాడిదా?" అనుకున్నాను...ఎందుకంటే ఆయన "గాడిద" పార్టీ కేండిడేటు. ఇంకా నయం ఈ మహానుభావుడు నలభై ఏళ్ల క్రితమే ఆ గోడ కట్టేసి ఉంటే నేను అది దూక లేక ఇండియా లోనే ఉండిపోవలసి వచ్చేది....ఇండియా వాళ్ళు ఎంత అదృష్టవంతులో కదా" కూడా అనిపించింది. అలాగే హిలరీ క్లింటన్ అనే ఆవిడ "నా హయాంలో ఉగ్రవాదుల వెనకాల పడి తరిమేస్తాను" అంటుంది. అరేబియా గుర్రాల్లా పరిగెడుతున్న ఆ ఐసిస్ ఉగ్రవాదుల్ని చిన్న గున్న ఏనుగులా ఉన్న ఈవిడ ఏం తరిమికొడుతుందీ, నా తలకాయ" అనుకున్నాను అది విని. ఆవిడది "ఏనుగు" పార్టీ.

అమెరికాలోనే అగ్ర నాయకులు ఆయా పార్టీ గుర్తులని ప్రతిబింబిస్తూ మాట్లాడుతుంటే ఇండియా నాయకులు ఏమన్నా తీసిపోయారా? దమ్ములుంటే ఒక సారి కేసీఆర్ కీ, చంద్ర బాబు నాయుడికీ, వై యస్. జగన్ కీ ఒకే వేదిక మీద అమెరికా వాళ్ళ పద్ధతిలో ఒక డిబేట్ పెట్టి చూడండి. టాపిక్ ఏదైనా పరవా లేదు. టీవీ రేటింగులు ఆకాశానికి ఎదిగిపోక పోతే నా మీద ఒట్టే. ఆ డిబేట్లు చూడడానికి అమెరికా నుంచి కూడా కులాల వారీగా, ప్రాంతాల వారీగా సూట్లూ, బూట్లూ వేసుకుని ఎన్నారై జనం దిగుమతి అయిపోతారు. ఎందుకంటే ఈ మధ్యనే మన ప్రభుత్వాలు మనోళ్ళనే అమెరికాలో జన సమీకరణకి ప్రభుత్వ ప్రతినిధులుగా నియమించడం మొదలు పెట్టారు. వాళ్ళ ప్రధాన కర్తవ్యం ఇలాంటి సమీకరణలే కదా!

అసలు అమెరికాలో ఎన్నికల సమయంలో పెద్ద పెద్ద కంపెనీల వాళ్ళు, ఐశ్వర్యవంతులు, లాబీ వర్గాల వారు ఎన్నికలలో నుంచున్న వాళ్లకి డబ్బిచ్చి, వాళ్ళు సెనేటర్ గానో, కాంగ్రెస్మన్ గానో నెగ్గాక కావలసిన పనులు చేయించుకుంటారు. వోటర్లకి పైసా కూడా దక్కదు. కానీ ఇండియాలో ఎన్నికలలో నుంచున్న వాళ్ళే అందరికీ డబ్బిచ్చి, ఎమ్మెల్యేగా నెగ్గాక అప్పుడు సారా కొట్లు, ఇసక వ్యాపారాలూ, అమరావతిలో భూమి కొనుగోళ్ళు సునాయాసంగా చేసుకుంటారు. అంచేత ఇండియా డిబేట్లలో తిట్టుకోడానికి చాలా ఆసక్తికరమైన అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికాలో తమ పార్టీ తరఫున ప్రెసిడెంట్ పదవికి ఎవరు పోటీ చెయ్యాలీ అని గాడిదలు, ఏనుగులూ వాటిలో అవే డిబేట్లు జరుపుకుంటున్నాయి. అది తేలాక అప్పుడు గాడిదా, ఏనుగూ తలపడతాయి. మన దేశంలో కూడా వారి వారి వాగుడుని బట్టి పార్టీ గుర్తులని మార్చుకుంటే నిజాయితీగా ఉంటుంది అని నా "బోడి" సలహా. గాడిద, పంది, కోతి, కుక్క, పిల్లి, ఎలక, చుంచు, కాకి-----ఇలా కాదేదీ పార్టీ గుర్తులకి అనర్హం. అప్పుడు ఇండియాలో ఈ డిబేట్లు పెడితే భలే సరదాగా ఉంటుంది కదా! వాళ్ళు నుంచునే పోడియం వెనకాల తెర మీద ఆయా జంతువుల బొమ్మలు కూడా పెడితే మరీ బావుంటుంది.

ఈ నోదంతా చదివి మా క్వీన్ విక్టోరియా పక పకా నవ్వేసి.. "గొప్పగా రాసేశాను అనుకుంటున్నావేమో మొగుడూ….నీకు గాడిద పార్టీకీ, ఏనుగు పార్టీకి తేడా తెలీదు. అసలు ఏ పార్టీ గుర్తు ఏదో సరిగ్గా తెలీకండా రాసి పారేశావు. అందుకే నీ సలహా ఎప్పుడూ బోడి సలహాయే" అని మామూలు కంటే ఘాటిగా టెంకి జెల్ల కొట్టేసి అర్ధరాత్రి వర్క్ కి పారిపోయింది. చెప్పొద్దూ, అప్పుడు అర్ధం అయింది….ట్రంప్ గారి రిపబ్లికన్ పార్టీ గుర్తు గాడిద కాదు ఏనుగు సుమా అనీ, అలాగే నేను ఏనుగు అనుకున్న హిలరీ గారు నిజానికి గాడిద పార్టీకి చెందిన ఆవిడ అనీ. కానీ, నేను చేసింది పొరపాటే అయినా ...కానీ ఏ రాయి అయితేనేం పళ్ళు రాలగొట్టుకోడానికీ, ఎవరు నెగ్గినా మనకి ఒరిగేది ఏమీ లేదు కదా అని కూడా అనిపించింది. ఇది అక్కడా, ఇక్కడా ఒకటే. రాజకీయవాదులలో చాలా మంది వాటికున్న కనీస సహజ గుణాలు కూడా లేని ఒక రకమైన జంతువులే!

❖❖❖❖❖







❖❖❖❖❖

# సినీ(మా) చదువులు

శ్రీమతి  పెయ్యేటి శ్రీదేవి, హైదరాబాద్

' ఊ ' టి.వి.లో సినీహీరో కమల్ తో ఇంటర్వ్యూ జరుగుతోంది.

హీరోగారి తల్లి, తండ్రి, తమ్ముడు టి.వి. ముందు కూచుని ఇంటర్వ్యూ కళ్ళార్పకుండా చూస్తున్నారు.

' నమస్కారం కమల్ గారూ!'

' నమస్కారం.'

' మీరు నటించిన ' శనిగాళ్ళకి మొనగాడు ' చిత్రం సూపర్ హిట్టయింది.  రేపు వందరోజుల పండగ జరుపుకుంటోంది.  ఈ సినిమా వల్ల మీకు మంచి పేరొచ్చింది.  దీనికి మీరెలా ఫీలవుతున్నారు?'

' చాలా చాలా హేపీగా వుందండి.  ఈ సినిమా ఇంత సూపర్ డూపర్ హిట్ చేసిన ప్రేక్షకదేవుళ్ళకు, నన్ను ఆదరించిన ఎంతోమంది నా అభిమానులకు, అలాగే మా డైరెక్టరు సన్యాసిరావుగారికి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.'

' మీరు నటించిన మొదటి చిత్రం, ' అ ఆ ఇ ఈ ఉ ఊ ' లో మీ నటనకి మీకు నంది అవార్డు వచ్చింది.  దీనికి మీ స్పందన ఏమిటి?'

' చాలా థ్రిల్లింగ్ గా వుంది.  నా నటనకి నంది అవార్డు వస్తుందని అసలు నేనూహించలేదు.'

' ఇంకా ఏమన్నా చిత్రాలు చేస్తున్నారా?'

' ఇప్పుడు ' సోనీ ' చిత్రం ఆస్ట్రేలియాలో షూటింగ్ లో వుంది.'

' ఇంకా చిత్రాలున్నయా?'

' ఆ.  చాలా వున్నాయండి.  ఒక హిందీ చిత్రం, రెండు తమిళ చిత్రాలు, నాలుగు తెలుగు చిత్రాలు.'

' తెలుగు చిత్రాలుంటే ఏమేమిటి?'

' ఎటు పోతోందీ దేశం?, మదరాసీ మామీ, రుద్రాక్ష, ఒరే పైలట్!'

' రుద్రాక్ష అంటే పౌరాణిక చిత్రమా?'

' కాదు.  సాంఘికచిత్రమే.  వినూత్నమైన స్టోరీ.  పెళ్ళయిన ఆడవారికి గుర్తుగా మెడలో మంగళసూత్రాలుంటాయి.  మగవాళ్ళకు కూడా పెళ్లయిన గుర్తుగా కుడిచేతికి వధువు రుద్రాక్ష కడుతుంది.  ఆ రుద్రాక్ష చూసి

పెళ్ళయిందని తెలుసుకుని, ఏ అమ్మాయీ ప్రేమించి మోసపోదు. అత్తలని కోడళ్ళు, కోడళ్ళని అత్తలు బాధలు పెట్టకుండా ఎలా అరికట్టవచ్చో, కట్నాలు తీసుకోకుండా ఎలా నియంత్రించ వచ్చో ఈ చిత్రంలో బాగా చెప్పారు.'

' ఒరే పైలట్ టైటిల్ కూడ వెరైటీగా వుంది?'

' అవును. కథ కూడా చిత్రంగానే వుంటుంది. అందులో హీరో గోల్డ్ మెడలిస్ట్. ఉద్యోగం కోసం ఇంటర్ వ్యూలకు వెడుతూంటాడు. ఒక ఇంటర్ వ్యూ అధికారి ఏభయి వేలు లంచం అడుగుతాడు. హీరో అతన్ని చీవాట్లు పెట్టి, విసురుగా బైటికొచ్చేస్తాడు. తరువాత బతుకుతెరువు కోసం రిక్షా తొక్కుతాడు. మిగతా ఇంటర్వ్యూలకు కూడా అటెండవుతూంటాడు. ఒకసారి లంచం అడిగిన ఇంటర్వ్యూ అధికారి, ' ఒరే రిక్షా, ఇలారా' అంటూ హీరో రిక్షా ఎక్కుతాడు. హీరోని గుర్తు పట్టడు. అనుకోని పరిస్థితుల్లో హీరో అతని కూతుర్నే ప్రేమిస్తాడు. తరువాత అతడికి ఒక ఇంటర్వ్యూలో సెలెక్ట్ కావడంతో పైలట్ గా ఉద్యోగం వస్తుంది. ఏరోడ్రోములో ఆ అధికారి ఫ్లైట్ ఎక్కుతూ తన కూతురు పైలట్ తో పాట పాడుతుంటే, కోపంగా పళ్ళు నూరుతూ, ' ఒరే, పైలట్!' అని అరుస్తాడు. ఇలా సాగుతుంది స్టోరీ.'

' బాగుందండి. మీరు చేస్తున్న చిత్రాలు చాలా వైవిధ్యంగా వుంటున్నాయి. కథ బాగుంటేనే ఒప్పుకుంటారా?'

' నేను ఒప్పుకోవడం కాదు. మంచి కథాచిత్రాలే నా దగ్గరకు వస్తున్నాయి.'

' మీ మొదటి చిత్రంలో హీరో పేరు కమల్. మీ పేరూ కమల్ యేనా?'

' కాదు. నా అసలు పేరు వాసు. నా మొదటి చిత్రదర్శకుడు నా పేరు కమల్ గా మార్చారు. నా మొదటి చిత్రంలో హీరో పేరు కూడా కమల్ యే.'

' ఆఖరిగా ఒక ప్రశ్న. మీరు సినీహీరో ఎల అయ్యారు? కొంతమంది హీరోలు డాక్టరు అవాలనుకునో, ఇంజనీరు అవాలనుకునో యాక్టరయిన వాళ్ళున్నారు. మీరూ అలాగేనా, లేక హీరో అవాలని ప్రయత్నాలు చేసారా?'

' పెద్దగా నేనేం ప్రయత్నాలు చెయ్యలేదు. మా ఇంట్లో టి.వి. వుండేది కాదు. సినిమాలు చూడాలన్నా ఆంక్షలు. కనీసం వారపత్రికలు కూడ చదవనిచ్చేవారు కాదు. నన్ను పెద్ద డాక్టరు చెయ్యాలని మా అమ్మగారి ఆశయం. ఒక విధంగా మా అమ్మగారే కారణం నేను యాక్టరు కావడానికి.'

' విచిత్రంగా వుంది. మీ ఇంట్లో టి.వి. లేదు. సినిమాలు చూడనిచ్చేవారు కాదంటున్నారు. డాక్టరు చెయ్యాలని మీ అమ్మగారి ఆశయం అంటున్నారు. మరి మీరింత గొప్ప సినిమా హీరో ఎలా అయ్యారు? కొంచెం ఆ వివరాలు మా ' ఊ టి.వి. ' ప్రేక్షకులకు చెబుతారా?'

' తప్పకుండా చెబుతానండీ.'

******************************

' ఆంటీ! మా మమ్మీ ఈ వారం పత్రిక ఆంధ్రరత్న ఇమ్మన్నారు.' అంటూ పక్కింటి రాజేశ్వరి గారమ్మాయి, పదేళ్ళ స్వాతి వచ్చి అడిగింది.

సుమిత్ర, రాజేశ్వరి ఎంతో స్నేహంగా వుంటారు. అందరూ స్కూళ్ళు, ఆఫీసులకి వెళ్ళాక పని పూర్తి చేసుకుని కబుర్లలో పడతారు. టి.వి.లగురించి, వాటివల్ల పిల్లల చదువులు పాడవుతున్నాయని, క్రికెట్, దేశరాజకీయాలు, సినిమాలు, ఇలా దేశంలో జరిగే అన్ని విషయాలూ చర్చించుకుంటారు. అసలు వాళ్ళు మాట్లాడుకోని విషయం వుండదేమో. ఎక్కువగా సుమిత్ర వీటి గురించి మాట్లాడుతుంది. రాజేశ్వరిది వినడం వంతు.

సుమిత్ర ఇంట్లో చిన్న పోర్టబుల్ టి.వి. వుంది. పిల్లల చదువులు పాడవుతాయని కేబుల్ కనెక్షను తీసుకోలేదు. పెద్దాడు వాసు టెంత్ లోకొచ్చాడు. చిన్నాడు శ్రీకాంత్ సెవెంత్. ఒకడ్ని డాక్టరు, రెండవ వాడిని ఇంజనీరు చదివించాలని ఆవిడ తాపత్రయం. ప్రతి రోజు ఇద్దరూ స్కూల్ నించి రాగానే ఏదో టిఫిను పెట్టి, కాసేపు వాళ్లని ఆడుకోనిచ్చి, తరవాత దగ్గరుండి చదివిస్తుంది. తొమ్మిది కొట్టగానే భోజనం పెట్టి, మళ్ళీ ఓ గంట చదివించి, టి.వి.లో ఏమన్నా విజ్ఞాన విషయాలు వస్తే చూడమంటుంది. మళ్ళీ తెల్లవారురుఝామున నాలుగ్గంటలకే లేపేసి చదివిస్తుంది. వాళ్ళు నిద్రమొహాల్తో తిట్టుకుంటూ, జోగుతూ ఎలాగో చదువుతారు. తల్లి ఏ పనిలోనో వుంటే, ' అమ్మయ్య ' అనుకుంటూ ముసుగు తన్ని పడుకుంటారు. ఆవిడ కేకలు పెట్టగానే గమ్మున లేచి, ఆమె పెట్టిన టిఫిన్ తిని, ఇంకా ఎన్నేళ్ళు చదవాలిరా బాబూ ఈ చదువు అనుకుంటూ బద్ధకంగా స్కూలుకి బయలుదేరతారు. ఇదీ ఆ బుద్ధిమంతుల రోజువారీ దినచర్య. సుమిత్ర ఎం.ఏ చదివినా ఇంట్లో పని, పిల్లలని చదివించడం కుదరదని, వచ్చిన ఉద్యోగం కూడా మానుకుంది. పిల్లలు వెళ్ళాక సుమిత్ర ఇంటిపని ముగించుకుని, ఆ వారం వీక్లీలన్నీ తిరగేస్తుంది. సుమిత్ర, రాజేశ్వరి కలిసి వీక్లీలన్నీ కొంటారు. సుమిత్ర కొననివి రాజేశ్వరి కొంటుంది. రాజేశ్వరి కొననివి సుమిత్ర కొంటుంది.

ఆ వీక్లీలలో పిల్లలు చదవకూడని, దాంపత్యం గురించిన ప్రశ్నలు, అశ్లీలపు సినిమా బొమ్మలు, ఇలా పెద్దవాళ్ళకి సంబంధించిన శీర్షికలు, అన్నీ చింపగా, ఆ పుస్తకం అట్టతో కలిపి ఆరు పేజీలకి వస్తుంది.

ఆ ఆరు పేజీల పుస్తకం ఆ వారం వీక్లీ రత్నావని, ఆంధ్రమాల రాజేశ్వరి కూతురు స్వాతికిచ్చి పంపింది. మిగతా చింపిన పేజీలు రాజేశ్వరికిచ్చింది.

' నీ పిచ్చిగాని, సుమిత్రా! నువు పిల్లల్ని ఎంత క్రమశిక్షణలో పెట్టినా బైటి వాతావరణం ఎలా వుందో వాళ్ళకి తెలీదూ? ఈ పుస్తకాలు వాళ్ళ ఫ్రెండ్సిళ్ళలోనో, ఇంకో రకంగానో చదవకుండా వుంటారా? ' ఆరు పేజీల పుస్తకం పది రూపాయలేమిటమ్మా? పేజీ రూపాయికన్నా ఎక్కువా?' అంటూ మా స్వాతి నవ్వుకుంది. నేనూ అలాగే మొన్న ' ఖ్యాతి ' పత్రికలో పిల్లలు చదవకూడదని ఏదో ఘోరంగా వుంటే, ఆ పేజీ చింపేసాను. తీరా ఆ పుస్తకం అంతకు ముందరే వాళ్ళ ఫ్రెండింట్లో మా స్వాతి చదివిందని తెలిసింది. నువ్వు పుస్తకాల్లో పేజీలన్నీ చింపేసి సెన్సారు చేస్తున్నావు గాని, అవన్నీ మనకన్నా ముందరే పిల్లలు చదివేసి వుంటారు. పిల్లల్ని ఎంత కంట్రోల్లో పెట్టాలన్నా వాళ్ళకి అన్ని విషయాలూ మనకన్నా ఎక్కువే తెలుసు. నువ్వు కంట్రోల్లో పెట్టిన కొద్దీ ఆసక్తి ఎక్కువై వాళ్ళలో వున్న కోరికలు, ఆశలు ఏదో ఒకరోజు ఒక్కసారిగా పడగ విప్పి బుస్సున కాటేస్తాయి. అప్పుడు నిన్ను కూడా లెఖ్ఖ చేయని పరిస్థితి వస్తుంది. వాళ్ళని చదివిస్తూనే, తగిన స్వేఛ్ఛని కూడా ఇవ్వాలి. ఇంట్లో కేబుల్ లేనందున ఫ్రెండ్సిళ్ళలో చూడటానికి అలవాటు పడతారు. అదే నీ ఇంట్లో వుంటే కొత్తలో చూస్తారు. తరవాత పెద్దగా పట్టించుకోరు. వాళ్ళు టి.వి. చూడకూడదని, పత్రికలు చదవకూడదని ఎందుకనుకుంటావు? వాళ్ళకి తగినంత స్వేఛ్ఛ ఇస్తే మంచి, చెడు వాళ్ళే తెలుసుకుంటారు.'

ఇంతలో సుమిత్ర కొడుకు వాసు కోపంగా వచ్చాడు. పుస్తకాల సంచి టేబుల్ మీదకి విసిరేసాడు.

సుమిత్రకి కంగారొచ్చింది. పరీక్ష సరిగా రాయలేదేమోనని. అక్కడికీ రాత్రి అన్నీ కూచోబెట్టి చదివించింది.

' ఏరా, పరీక్ష సరిగ్గా రాయలేదా?'

' ఇవాళ ' ఊ టి.వి.వాళ్ళు క్విజ్ కండక్ట్ చేసారు.'

' 1. బాలసుబ్రహ్మణ్యానికి సౌందర్య కోడలిగా నటించిన చిత్రమేది?'

' 2. పొద్దస్తమానూ తిని తొంగుంటే మడిసికీ గొడ్డుకీ తేడా ఏటుంటది? మడిసన్నాక కాసింత కలాపోసనుండాలి.' ఈ సంభాషణ చెప్పిన నటుడు ఎవరు, ఏ చిత్రంలో?'

' 3. ముమైత్ ఖాన్ హీరోయిన్ గా నటించిన చిత్రమేది?'

' 4. ఎవడు కొడితే దిమ్మ తిరిగి మైండ్ బ్లాకవుతుందో, వాడే పండు.' ఈ డైలాగు ఏ చిత్రంలోనిది?'

' 5. నాగేశ్వరరావు నారదుడిగా నటించిన చిత్రమేది?'

' 6. ' సండే అననురో, మండే అననురో, ఎన్నడు నీదానరో' ఈ పాట ఏ చిత్రం లోనిది?'

' 7. ఎన్.టి.ఆర్. నటించిన మొదటి చిత్రం ఏది?'

' 8. ఆవిడా మా ఆవిడే చిత్రంలో నటించిన హీరోయిన్లుగా వేసిన ఇద్దరి పేర్లూ ఏమిటి?'

' 9. మానాన్నకి పెళ్ళి చిత్రానికి మాటల రచయిత ఎవరు?'

' 10. య, ర, ల, వ తర్వాతి అక్షరాలు ఏమిటి?'

ఇవీ, వాళ్ళిచ్చిన ప్రశ్నలు! అందరూ చాలా బాగా చెప్పారు. నేనొక్కణ్ణే ఏమీ చెప్పలేకపోయాను. మనింట్లో అన్నీ ఆంక్షలేగా? టి.వి. చూడకూడదు, సినిమాలకి వెళ్ళకూడదు. ఎక్కడ చెడిపోతామో అని నీ భయం. అందరిళ్ళలో కేబుల్ టి.వి.లున్నాయి. వారపత్రికలూ చదువుతారు, సినిమాలూ చూస్తారు. అందుకే వాళ్ళకి జనరల్ నాలెడ్జి బాగా వుంది. వాళ్ళేమన్నా చెడిపోయారా? నీలా వాళ్ళిళ్ళల్లో ఆంక్షలు పెట్టరు.' తల్లితో కోపంగా అన్నాడు వాసు.

' ఏరా వాసూ? య ర ల వ తర్వాత అక్షరాలు కూడా నీకు తెలీవా పోనీ?'

' ఆ. అదొక్కటే చెప్పాను. మిగతా వాళ్ళు ఆ ఒక్కటీ తప్ప మిగిలినవన్నీ చెప్పారు.'

ఆ సాయంత్రం సుమిత్ర భర్త రాఘవ వస్తూనే పెద్ద టి.వి. కొని తెచ్చాడు. వెంటనే వెయ్యి రూపాయలు డిపాజిట్ కట్టి, కేబుల్ కనెక్షను కూడా తీసుకున్నాడు.

' ఏమండీ! ఏమిటిది? పిల్లల చదువులు..........'

' ఇంక నువ్వేం మాట్లాడకు సుమిత్రా! ఇందాక వాసు మాస్టారు కనిపించి, ' ఏమండీ, మీ అబ్బాయి బాగా

చదువుతాడు. ఎంతో తెలివైన వాడు అనుకుంటే, ఇవాళ ఊ టి.వి.వాళ్ళు కండక్ట్ చేసిన క్విజ్ లో ఒక్క ప్రశ్నకి మాత్రమే సమాధానం చెప్పగలిగాడు. అన్నీ ఈజీ ప్రశ్నలే కదా! రోజూ టి.వి.ల్లో వస్తున్న విషయాలే కదా? అందరూ చకచకా చెబుతూంటే, మీ అబ్బాయి ఒక్కడూ దిక్కులు చూస్తూ కూచున్నాడు.' ఇలా మాస్టారు అనేసరికి నా తల తీసేసినట్టయింది సుమిత్రా! అప్పటికీ, ఇప్పటికీ రోజులు మారాయి. చదువులు మారాయి. మనుషులూ మారారు. కాలం మారుతోంది. కాలంతో పాటు మనమూ మారాలి. అందుకే నువ్వూ మారు. వాళ్ళ గురించి టెన్షను పెట్టుకోకు. ఎలా రాసి పెట్టుంటే అలా జరుగుతుంది.' నచ్చజెప్పాడు భర్త.

ఇంతలో స్కూలు నించి రెండో కొడుకు వచ్చి, కొత్త టి.వి. కేబుల్ కనెక్షను చూసి, ' అమ్మయ్య, ఇప్పటికైనా పెట్టించారు. ఇవాళ అంత్యాక్షరి పాటల పోటీలో ఒక్కటీ పాడలేకపోయాను.' అంటూ కాళ్ళు కూడా కడుక్కోకుండా, అన్న వాసు చేతిలోంచి రిమోట్ లాక్కుని టి.వి.ముందర కూచున్నాడు. తల్లి అన్నం తినమని పిలిచినా వాళ్ళకి వినిపించలేదు. అన్నం కలిపి తీసుకొచ్చి, వాళ్ళు టి.వి. చూస్తూంటే బలవంతంగా తినిపించింది సుమిత్ర. ఆ ఇద్దరు సుపుత్రులు ఎంత చెత్త ప్రోగ్రాములు కళ్ళప్పగించి చూస్తున్నా సుమిత్ర ఏమనలేక పోయింది. అలవాటుగా తెల్లవారుకట్ట పిల్లల్ని నిద్రలేపి చదివిద్దామని వచ్చిన సుమిత్రకి ఎప్పుడూ విసుగుతో తిట్టుకుంటూ లేచే సుపుత్రులిద్దరూ ఇంకా టి.వి. చూస్తూనే వున్నారు. టి.వి.లో వచ్చే జుగుప్సాకరమైన సన్నివేశాలకు బాధగా కళ్ళు తుడుచుకుంది. ఎక్కడ వాళ్ళ జనరల్ నాలెడ్జి దెబ్బ తింటుందోనని ఏమనలేక పోయింది సుమిత్ర. ఇద్దరికీ రాను రాను సినిమాల మీద వ్యామోహం పెరిగింది. ' పై ' ఛానెల్ వాళ్ళు నిర్వహించిన నూతన నటీనటుల పోటీలో సెలక్టయ్యాడు వాసు. మొదటి చిత్రంలోనే మంచి పేరు రావడంతో బిజీ నటుడైపోయాడు. తమ్ముడు సినీపాటల రచయిత అయ్యాడు.

************************************

' అంటే మీరు సినీహీరో అవడం చాలా చిత్రంగా జరిగింది. ఐతే చివరిగా ఒక ప్రశ్న. మీ కిష్టమైన హీరో, హీరోయిన్లు ఎవరు?'

' నాకిష్టమైన హీరో, హీరోయిన్లు ఎవరూ లేరు. ఆ మధ్య సినిమా షూటింగ్ కి ఆస్ట్రేలియా వెళ్ళినప్పుడు, సిడ్నీలో ఒకరింట్లో పాతచిత్రాలు చూసాను. ' వెలుగునీడలు ', ' సిరిసంపదలు ', ' పూజాఫలం ;, ఇంకా ఎన్.టి.ఆర్. గారి సినిమాలు, అవన్నీ చూస్తుంటే సావిత్రిగారు మహానటి అనిపించింది. ఆవిడని అంత మహానటిగా అందరూ ఎందుకు చెప్పుకుంటారో, ఆవిడ నటన చూసాక అర్ధమైంది. అటువంటి మహానటి మరొకరు లేరు, ఉండబోరు. తరవాత, హీరోల విషయానికి వస్తే, ఇప్పుడన్నీ మూసలో పోసిన చిత్రాలే కనక ఎవరికీ తమ నటనని ప్రదర్శించే అవకాశమే రావడం లేదు. ఇదివరకు ఎన్.టి.ఆర్. గారు, నాగేశ్వరరావు గారు, ' సీతారామకళ్యాణం ', ' లవకుశ ', ' దేవదాసు ', ' విప్రనారాయణ ' లాంటి చిత్రాలలో వెరైటీగా వుండే ఛాలెంజింగ్ పాత్రలు తపోదీక్షతో చేసారు కనక వారి కీర్తి అజరామరమైంది.'

' చాలా సంతోషమండీ కమల్ గారూ! మా ' ఊ టి.వి.' ప్రేక్షకులకి ఎన్నో విషయాలు చెప్పారు.'

' ఊ టి.వి. ప్రేక్షకులకి, నన్ను పరిచయం చేసిన ఊ టి.వి. వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.'

*********************

టి.వి.లో ఇంటర్వ్యూ చూసిన సుమిత్రకి తన కొడుకు పెద్ద సినీహీరో అయినందుకు సంతోషించాలో, డాక్టరవనందుకు బాధపడాలో అర్థం కాలేదు. ఒకప్పుడు రాజేశ్వరి అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. రాజేశ్వరి కొడుకు డాక్టరు, కూతురు ఇంజనీరు అయ్యారు. సుమిత్ర ప్రఖ్యాత హీరోకి, ప్రఖ్యాత సినీ బూతుపాటల రచయితకి తల్లి అయింది.

❖❖❖❖❖



## బాలవాహిని

ఇనుము విరిగెనేని యినుమారు ముమ్మారు
కాచి యతుకనేర్చు గమ్మరీడు
మనసు విరిగెనేని మిరియంట నేర్చునా?
విశ్వదాభిరామ వినురవేమ

భావం:

ఇనుము విరిగితే దానిని కాల్చి రెండు మూడు సార్లు అతికించవచ్చు. కానీ అదే మనిషి మనసు ఒకసారి విరిగితే (అంటే ఏదైనా విషయం వల్ల మనసు నొచ్చుకుంటే) దానిని మరలా అతికించుట ఎవరితరమూ కాదు.

## సామెతలు:

అంత్య నిష్టూరం కన్నా, ఆది నిష్టూరం మేలు

అడగందే అమ్మ అయినా పెట్టదు

అభ్యాసము కూసువిద్య

ఒక దెబ్బకు రెండు పిట్టలు

అంతా మనమంచికే

**పొడుపు కథలు**

దారం కాని దారం - మందారం

ఎండలో కనిపించేది - వెంట నడిచేది

నీడ

❖❖❖❖❖

# ఆదిశక్తి

"**మా**మ్మగారూ, రమ ఎక్కడికి వెళ్లిందో మీకేం చెప్పలేదా? ఏడవుతుంది, యింకా యింటికి రాలేదు చూడండి."

"నాకేం చెప్పలేదు బాబూ! 'మామ్మగారూ! ఆయన వచ్చేవరకు పిల్లల్ని మీ యింట్లో కాస్త కూర్చోపెట్టుకుంటారా, ఆయనొచ్చాక తాళం యిచ్చి, పిల్లల్ని అప్పగించండి' అంది. అక్కడికీ అడిగాను 'ఎక్కడికి వెడుతున్నావు? మీ ఆయన వచ్చేలోగా రావా?' అంటే, 'పనుంది, వచ్చాక చెపుతా, ఆలస్యం అవచ్చు, అందుకే తాళం యిచ్చాను' అంటూ హడావిడిగా వెళ్లింది బాబూ!"

"ఎక్కడికెడుతున్నది చెప్పకుండా వెళ్లడం ఏమిటి? నాకు ఫోనన్నా చెయ్యొచ్చు గదా! పిల్లల్ని వదిలేసి వెళ్లి యింతసేపు ఏం చేస్తున్నట్టు?"

"ఏదో పనుండే వెళ్లివుంటుందిలే నాయనా! రమ అలాంటి బాధ్యత లేకుండా తిరిగే రకమా? నీవు ఫోను చెయ్యకపోయావా?"

"ఆ చేశా, స్విచ్ ఆఫ్ అని వస్తూంది. అసలు ఎన్ని గంటలకి వెళ్లింది?"

"పిల్లలు స్కూలునించి రాగానే వాళ్లకి టిఫిను అదీ పెట్టి, బట్టలు మార్చి, పుస్తకాలు యిచ్చి యిక్కడ కూర్చుని హోమ్‌వర్క్ చేసుకోండి అంటూ వెళ్లింది. నాలుగు దాటింది..."



"సామానేమన్నా తీసికెళ్లిందా వెంట?"

"ఏదో భుజాన గుడ్డ బ్యాగ్ తప్ప యింకేం లేదు బాబూ..."

"ఎటు పోయిందీ, చెప్పాచెయ్యకుండా యీ వెళ్లడం ఏమిటి? పిల్లలు అమ్మ అని గోలపెడ్తున్నారు. ఆకలంటున్నారు. రానీండి చెపుతా, చెప్పా పెట్టకుండా..."

"అంత కోపం ఎందుకులే, వచ్చేస్తుంది. ఈ వూర్లో బయటికి వెళ్లిన మనిషి తిరిగి టైముకి రావడం అంటే ట్రాఫిక్‌లో పడి ఎంత కష్టం. కాస్త ఆలస్యం అవుతుంది. వాళ్లకి ఆకలంటే ఇదిగో యీ బ్రెడ్ తీసికెళ్లి పెట్టు. లేదంటే కాస్త బయటనించి ఏమన్నా తెచ్చిపెట్టు. ఊరికే గాభరాపడకు అలాగ..."

❖ ❖ ❖

"హలో... హలో... ఎవరు? ప్రసాదా... ఏమిటి బాబూ, ఇంత పొద్దుటే ఫోను చేశావు? అంతా కులాసాయే గదా! ఏమిటి సంగతి?"

"మామయ్యగారూ, రమ అక్కడికేమన్నా వచ్చిందా?"

"రమా! ఇక్కడికి రావడం ఏమిటి, ఎందుకు, వస్తున్నట్టు మాకేం చెప్పలేదే, మా యింటికేం రాలేదే? ఏమిటి, ఏం జరిగింది?"

"ఏమోనండి, నిన్న సాయంత్రం నాలుగు గంటలకి వెళ్లిన మనిషి ఎక్కడికెళ్లిందో, ఎందుకెళ్లిందో ఏమీ చెప్పకుండా పిల్లల్ని పక్కింట్లో మామ్మగారి దగ్గర వదిలి, తాళం యిచ్చి వెళ్లింది. ఇప్పటివరకూ యింటికి రాలేదు. రాత్రంతా ఎక్కడుందో, ఏమయిందో తెలీదు. వరంగల్ మీ ఇంటికి ఏమన్నా వచ్చిందేమోనని..."

"అయ్యో, అయ్యో! అదేమిటి బాబూ! రాత్రంతా రాలేదా యింటికి. ఎక్కడికి వెళ్లింది, ఏమయింది? ఇక్కడికేం రాలేదు. అంటే ఏమయింది నాయనా, ఇంట్లో ఏమన్నా గొడవ పడ్డారా? దాన్నేమన్నా అన్నావా? బాధలో, కోపంలో ఇల్లు వదిలి, ఏ అఘాయిత్యమన్నా చేసుకుందా? చెప్పవయ్యా బాబూ, అసలేం జరిగింది?"

"బాగుంది, చాలా బాగున్నాయి మీ మాటలు. మీ అమ్మాయిని నేనేదో తిట్టి కొడితే యింట్లోంచి వెళ్లిపోయిందన్నట్టు ఏమిటా మాటలు? నిన్నేం జరగలేదు మా మధ్య గొడవ. అయినా యింట్లో మొగుడు పెళ్లాం మాటమాట అనుకుంటే అలా పిల్లల్ని వదిలిపోతుందా అడది - అలా చెప్పకుండా చెయ్యకుండా వెళ్లిపోతుందా? రానీండి చెపుతా..."

"ఇదిగో, ఈ నీ కోపం, అహంకారం భరించలేకే ప్రాణం విసిగి ఎటన్నా పోయిందేమో! ఏదో అనే వుంటావు లేకపోతే పిల్లల్ని వంటరిగా వదిలి ఓ తల్లి అలా ఎందుకు వెడుతుంది? చెప్పు ఏం జరిగిందీ, యిప్పటికన్నా నిజం చెప్పు. నా కాళ్లు చేతులు ఆడడం లేదు.

"ఎన్నిసార్లు చెప్పాలండి, ఏం జరగలేదు నిన్న..."

"నిన్న కాకపోతే మొన్న, మొన్న కాకపోతే అంతకుముందు. కారణం లేకుండా ఎందుకు పోతుంది? ఇప్పటికైనా వెళ్లి పోలీస్ రిపోర్ట్ యియ్యి. అది యీ పూట రాకపోతే మాకు చెప్పు. వెంటనే వస్తాం. నేనూ మా వాళ్లకి అందరికీ ఫోన్లు చేసి అడుగుతా. వెళ్లవయ్యా బాబూ, వెళ్లు ముందు పోలీస్‌స్టేషన్‌కి."

❖ ❖ ❖

"మీరా, ఏమిటింత పొద్దునే వచ్చేశారు. రమ వచ్చిందా అక్కడికి? ఏది? మీరూ వచ్చారా అత్తయ్యగారు... రమ కబురు తెచ్చిందా ఏమన్నా?"

"రమ రావడం ఏమిటయ్యా నాయనా! కొంపముంచి వెళ్లిపోయిందయ్యా! ముప్పై ఏళ్లకే నూరేళ్ల బతుకు బుగ్గి చేసుకుందయ్యా నాయనా!"

"ఏమిటండీ మీరనేది? ఏమిటీ, ఏమయింది?"

"నిన్న నీతో మాట్లాడాక ఫోనులో మెసేజ్ చూశాను. ఎప్పుడు పెట్టిందో, నేను సాయంత్రం చూసుకోలేదు. రాత్రి చూసుకున్నాను."

"ఏం మెసేజ్ పెట్టింది?"

"ఏం పెడ్తుంది? ఓ ఆడపిల్ల మనసు విరిగిపోయి, అఘాయిత్యం చేసుకోడానికి యిల్లు వదిలి వెళ్లిపోయిన ఆడది ఏం రాస్తుంది? 'నాన్నా, అమ్మా, యింక నేనీ కష్టాలు భరించలేను. నాలో ఓపిక, సహనం చచ్చిపోయి యీ నిర్ణయానికి వచ్చాను. పెళ్లయిన పదేళ్లలో ఒక్క రోజు నా బతుకులో సంతోషం అన్నది లేదు. కట్టుకున్న భార్య అన్న ప్రేమ, అభిమానం ఎలాగో దక్కలేదు. ఎప్పుడూ కసుర్లు, విసుర్లు, ఎత్తిపొడుపులు, అరుపులు, సామాను విసరడాలు, మగ అహంకారంతో ఏ చిన్నపాటి తప్పునీ కొండంత చేసి అవమానపరుస్తూ, సాధిస్తూ, అసలు ఆ మనిషిలో మానవత్వం వుందా అనిపిస్తుంది నాన్నా! పిల్లలు పుట్టాక అయినా మారతారన్న ఆశ అడియాస అయిపోయింది. తెల్లారిం దగ్గరనించి ఏదో తప్పు దొరకదా అని సాధించడమే పని. ఇంక భవిష్యత్తు మీద ఆశ





చచ్చిపోయింది. సుఖం, సంతోషం లేని బతుకు నాకక్కరలేదు నాన్నా! పిల్లలకోసం వాళ్లని అనాథలుగా చేసి పోలేక యిన్నాళ్లు ఓర్చుకున్నాను. ఇంక సహనం ఆఖరి మెట్టుకు వచ్చాక నాకు మరో దారి కనపడక యింతకు తెగించి, యిల్లు వదిలి ఎటో వెళ్లి చచ్చిపోవాలని నిర్ణయించుకున్నాను. నే పోయాక అన్నా ఆయన మారతారేమో అన్నది ఒక్కటే ఆశ.' చూశావా ఎంత పెద్ద ఉత్తరం పెట్టిందో? రమా, ఎంత పని చేశావే తల్లీ! చావడం ఎందుకే తల్లీ! మేం యింకా బతికే వున్నాం గదా! మా దగ్గరకి రాలేదేమే తల్లీ! అయ్యో... రమా! ఏదో సంసారంలో చిన్నాచితక గొడవలనుకొన్నాం గాని నీ ప్రాణం యింత విసిగిపోయిందనుకోలేదే..."

"ఏమిటండీ... నేనేదో మీ అమ్మాయిని రాచిరంపాన పెడితే, బాధలు పడలేక యిల్లొదిలి పోయి చచ్చినట్టు నేరం నామీద వేస్తున్నారు. ఏదో భార్యాభర్తల మధ్య మాటమాట అనుకోరా? కోపాలు, తాపాలు వుండవా? అంతమాత్రానికి యిలా యిల్లు, పిల్లల్ని వదిలి ఆడవాళ్లు చావడానికి పోతారా? దానికి పొగరెక్కింది. మొగుడు చిన్న మాట అంటే యిలా పిల్లలని కూడా చూడకుండా వదిలేసి పోతుందా? ఏ యింట్లో గొడవలుండవు. అందరు ఆడవాళ్లు యిలాగే యిల్లు వదిలి చావడానికి పోతున్నారా?"

"పోరు నాయనా, ఏ ఆడదీ భర్త, సంసారం, పిల్లలు అన్నీ వదులుకుని అంత సులువుగా పోలేదు నాయనా! అందుకే ఎన్ని కలతలు, కలహాలు, కన్నీళ్లు వున్నా అన్నీ భరిస్తూ తనింతే పెట్టిపుట్టానని మనసులో దుఃఖిస్తూ భరిస్తుంది. ఏ ఆడదైనా యిల్లు వదిలి చావాలనుకుంటే ఇంక భరించే ఓపిక లేకే వెడ్తుంది. బాబూ! నేనూ ఆడదాన్ని, భార్యని, తల్లిని. ఆడదాని మనసు నాకు తెలిసినట్టు మీ మగవాళ్లకేం తెలుస్తుంది బాబూ! ఓ ఆడపిల్లని కని యిరవై ఏళ్లు పెంచి యింకో అయ్య చేతిలో పెడతారు కన్నవారు. ఇరవై ఏళ్లు ఒక చోట తల్లిదండ్రులు, అప్పచెల్లెళ్లు, అన్నదమ్ముల మధ్య ఆప్యాయతానురాగాల మధ్య పెరిగిన ఒక ఆడపిల్ల పుట్టి పెరిగిన చోటు, ప్రాణంలో ప్రాణంగా పెంచిన తల్లిదండ్రులని వదిలి, కేవలం పెళ్లి అనే రెండక్షరాల బంధంతో భర్త వేలు పట్టుకొని కొత్త చోటుకి, కొత్త మనుష్యుల మధ్యకి, కొత్త అలవాట్లు, కొత్త ఆచారాలు, కొత్త అనుబంధాలు, కొత్త చుట్టరికాల మధ్యకు కొత్త యింటికి కాపురానికి వెళ్లిన ఆడపిల్ల మనసు అప్పుడు ఎలా వుంటుందో మీ మగవాళ్లకేం తెలుస్తుంది? కొత్త యిల్లు, కొత్త మనుష్యులు, ఏం

చెయ్యాలో, ఏం చెయ్యకూడదో, ఏం అనాలో, ఏం అనకూడదో, తెలియని అలవాట్లు, తెలియని స్వభావాలు, అందరినీ విడిచివచ్చిన బెంగ, బితుకు బితుకుమంటూ ఎలా మనుష్యుల స్వభావాలు తెలుసుకుని కలుపుకుపోవాలో తెలియని అయోమయ స్థితిలో నమ్ముకుని తాళి కట్టించుకున్నవాడొక్కడే ఆప్తుడులా కనిపిస్తాడు. ఆ సమయంలో భర్తామెకి అండగా నిలిచి, ప్రేమానురాగాలు పంచి, నీకు నేనున్నానని భరోసా యిస్తే ఆ భార్య భర్తని అల్లుకుని ఆ యింటిని పొదరిల్లుగా మారుస్తుంది. కొత్త భార్యకి భర్త సహకారం యివ్వకపోతే, అత్తమామలు యీ యిల్లు నీది, యిక మనందరం ఒక కుటుంబం అనిపించేటట్టు ఆప్యాయతానురాగాలు చూపించి కొత్త కోడలిని ఆదరించాలి. పెళ్లయ్యాక నీవు అసలు దానితో ఏనాడన్నా ప్రేమగా వున్నావా? నీ శారీరక అవసరాలకి దగ్గిరవడం తప్ప భార్యకి ప్రేమానుభూతులు ఏనాడన్నా యిచ్చావా? బాబూ! పిల్లనిచ్చినవాళ్లం, ఎప్పుడు పుట్టింటికి వచ్చినా చిరునవ్వైనా కనపడని దాని మొహం చూసి ఎంత అడిగినా మొదట్లో అసలు చెప్పేది కాదు. పిల్లల పురుళ్లకొచ్చినపుడు మీ యిద్దరి మధ్య అన్యోన్యం, అనురాగం లేదన్నది కనిపెట్టినా, అల్లుడిని నిలదీయలేని కన్నవాళ్లం. మొన్న వాళ్ల తాతగారు పోయినపుడు వచ్చినపుడు దాని అవతారం చూసి ఎంతో అడిగాం? ఏం చెప్ప ను, ఎన్నని చెప్పనమ్మా! ఆ సంసారంలో ఒక్క రోజు సుఖం, సంతోషం లేదని ఏడ్చింది. ఇంటినిండా బంధుజనం. ఆ సమయంలో అంతకంటే ఏం అడగలేకపోయాం."

"దాని బతుకులో సుఖం లేకుండా చేశావు గదా! మీ అత్తగారు ఆడది కాబట్టి తోటి ఆడపిల్ల మనసు చెప్పగలిగింది. దానికేం లోటని, నీకు ఏం వుందని అంత అహంకారం? మొగుడ్ని అన్న ఒక్క అధికారంతో భార్యని మాటలతో, చేతలతో హింసించే అధికారం నీకెవరిచ్చారు. నా కడుపు మండిపోతోంది, దాన్ని పొట్టన పెట్టుకున్నావు."

"ఏంటండి, మీరు నాకు పాఠాలు చెప్తున్నారు. ఆ పాఠాలు అత్తవారింట ఎలా వుండాలో, మొగుడి దగ్గిర ఎలా వుండాలో మీ అమ్మాయికి చెప్పి వుంటే యింతదాకా వచ్చేది కాదు. మొగుడన్నాక ఒక మాట అంటే జవాబిస్తుందా, బొత్తిగా భయం లేకుండా ఎదిరించి జవాబులిస్తుంటే ఏ మొగుడూరుకుంటాడు?"

"చూడు బాబూ, అల్లుడివని కూతురికోసం యిన్నాళ్లూ సహించాం. మర్యాద యిచ్చా. ఇంటి యిల్లాలు, ఆడదంటే ఏమనుకుంటున్నావు? నీ కష్టంలో, సుఖంలో



భాగమయి, యింటెడు చాకిరి చేస్తూ, నీ విసుగులు, కసుర్లు భరిస్తూ, తెల్లారిందగ్గిరనించి రాత్రింబగళ్లు నీ కోసం, నీ యింటికోసం, నీ పిల్లలకోసం చాకిరీ చేసే భార్య. అర్ధాంగి అంటే ఏమిటో యిప్పటికన్నా తెల్సుకో. ఆడదంటే ఆదిశక్తి, లోకానికి జగన్మాత. అమ్మలగన్న అమ్మ ఆ శక్తి స్వరూపిణి. జగన్మాతకి పది చేతులు ఎందుకున్నాయో తెలుసా? పాపులని శిక్షించడానికి, నమ్మినవారికి ఆశ్రయం యివ్వడానికి, దుష్టులని దునుమాడడానికి, మంచివారిని అక్కున చేర్చుకోడానికి, లోకరక్షణ, దుష్టశిక్షణ చేస్తూ జగానికంతటికీ జగన్మాత ఆ తల్లి - యింట్లో యీ తల్లి పదిచేతులున్నట్లే భర్త అవసరాలు తీరుస్తూ, పిల్లల్ని కని పెంచుతూ, ఇల్లూ వాకిలీ సరిదిద్దుకుంటూ, తెల్లారి లేచింది మొదలు పది చేతులున్నట్టే నీ పని, పిల్లల పని, వంటపని, నీ విసుగులు, కసుర్లు భరిస్తూ, పిల్లలని బుజ్జగించి, తినిపించి, స్కూలుకి పంపి, యింటికొచ్చిన అతిథులని అన్నపూర్ణలా ఆదరిస్తూ, అత్తమామలని గౌరవిస్తూ, ఎన్ని అవతారాలెత్తుతుందో రోజుకి. ఆ ఆదిశక్తి కంటే యీ గృహిణి ఏం తక్కువ కాదు. అలాంటి యిల్లాలికి కావల్సిందేమిటి? రవంత ప్రేమ, కాస్తంత అభిమానం, అనురాగం. అది భర్త యిచ్చిననాడు దాసిలా సేవ చేస్తుంది భార్య. 'కార్యేషు దాసి, కరణేషు మంత్రి...' సామెత వినలేదా? క్షమయా ధరిత్రి అయిన పుడమితల్లి భూమాత కూడా ప్రకృతిని నిర్లక్ష్యం చేసి, నాశనం చేస్తే భరించలేక విలయం సృష్టించి తన శక్తి ఏమిటో నిరూపిస్తుంది సునామీలు సృష్టించి. అలాగే ఆడది సహనం ఆఖరిమెట్టుకి వచ్చినరోజు శిక్ష వేస్తుంది. చచ్చిపోవడం శిక్ష తనకు కాదు, నిన్ను శిక్షిస్తుంది. చచ్చి సాధించింది. ఇంక అనుభవించు. ఈ పిల్లలని ఎలా పెంచుతావో పెంచు. రెండు రోజులు యిల్లాలు యింట్లో లేకపోతే తలకిందులవుతున్నావు, అనుభవించు. ఓ తల్లి గర్భశోకంతో యిచ్చే శాపం ఇది నీకు. ఈ వయసులో మా కడుపు కోత బాధ యిది!"

"నీ శాపాలు అతన్ని ఏం చేస్తాయే, నీ పిచ్చిగాకపోతే. ఇతన్ని వూరికే వదలను. ఇపుడే పోలీసులకి కంప్లైంట్ యిస్తా. భార్యని హింసించి, ఆమె చావుకి కారణం అయిన యితను జైలుకెడితే తప్ప యిలాంటివారికి బుద్ధి రాదు."

"నాన్నా, ఆగండి. అంత అవసరం లేదు. పోలీసుల దాకా ఎందుకు? వెయ్యాల్సిన శిక్ష నేనే వేస్తాను."

"అమ్మా! రమా... రమా! నీవా? ఏమిటమ్మా, ఎక్కడికి వెళ్లిపోయావమ్మా?

ఒక్కమాట చెప్పకుండా ఏమిటమ్మా యీ పని? నీ మెసేజ్ చూసి కాళ్లు, చేతులు ఆడక పరుగెత్తి వచ్చాం. ఈ రెండు రోజులుగా మా పరిస్థితి...

"తెల్సు నాన్నా! మిమ్మల్నందరినీ బాధపెట్టాను. నాలుగు రోజుల కిందట నిజంగానే చావాలనుకుని వెళ్లాను. ఉప్మాలో వుప్పు మర్చిపోయిన నేరానికి ప్లేట్ మొహాన విసిరికొట్టి, యింట్లో పనిమనిషి ముందే నానా తిట్లు తిట్టి చేయి చేసుకున్న మొగుడు మారడని, చావొక్కటే దారి అనుకున్నా. కాని... నా పిల్లలు అనాధలయిపోకుండా సరిగా సమయానికి దుర్గ వచ్చి కాపాడింది నాన్నా! దేవతలా వచ్చి నాకుపదేశం చేసింది."

"దుర్గా... ఎవరు దుర్గామాత, ఏమిటి అమ్మవారా?"

"కాదు నాన్నా! దుర్గ నా చిన్నప్పటి స్నేహితురాలు. మన పక్కింట్లో కృష్ణమూర్తి గారుండేవారు, దుర్గా, నేను క్లాస్‌మేట్స్‌మి మెట్రిక్ వరకూ. మర్చిపోయారా?"

"ఆ దుర్గా... ఆ గుర్తుంది. ఆ అమ్మాయేం చేసింది? ఎలా వచ్చింది సమయానికి?"

"నాన్నా, దుర్గ పెళ్లయి భర్తతో ఢిల్లీకి వెళ్లిపోయింది నాలుగేళ్లక్రితం. ఇప్పుడు వాళ్లాయన ఉద్యోగం వదిలి, స్వంతంగా బిజినెస్ పెట్టారుట. అదిక్కడ ఒక ఇంటర్నేషనల్ స్కూలు మొదలుపెట్టిందట. మీరు స్వంత వూరు వరంగల్ వెళ్లిపోయారు. నేను ఎక్కడున్నది తెలుసుకోడానికి ప్రయత్నించినా అవలేదు. వారం క్రితం బజార్లో కనపడింది. సంతోషంగా కావలించుకుని, అడ్రసు అడిగి తీసుకుని, రెండు రోజుల క్రితం యింటికొచ్చింది నాన్నా! ఆ రోజు నా ఏడుపు అవతారం, యిల్లు, ఇంటినిండా విసిరేసిన ఉప్మా ప్లేటు అన్నీ చూసి అంతా గ్రహించి మొత్తం చెప్పేవరకూ వదల్లేదు. అంతా విని 'ఎలా సహిస్తున్నావు? ఎందుకు సహిస్తూ పడివున్నావు? బుద్ధి లేదా అని తిట్టింది. బి.ఇడి. చేశావు. నీకు లెక్కలు ఎంత బాగా వచ్చు. హాయిగా టీచర్ ఉద్యోగం కళ్లకద్దుకుని యిస్తారు. చేతకానిదానిలా యింట్లో యిలా పడివున్నావా? రా, నీకు నేను మా స్కూల్లో ఉద్యోగం యిస్తాను. ఇరవై వేలు జీతం. మాకు అవుట్‌హౌస్ వుంది. అందులో పిల్లలని పెట్టుకుని నీ పాటికి నీవు స్వతంత్రంగా బతుకు. ఆ మొగుడికి బుద్ధి చెప్పు. వెంటనే నీ సర్టిఫికెట్లు పట్టుకురా' అని చెప్పింది. అందుకే ఆ రోజు బయటికి వెళ్లాను. చెప్తే వెళ్లనివ్వరని తెలుసు. అప్పటివరకూ చావాలనే ఉద్దేశం రాలేదు. అక్కడికి వెళ్లాక 'నీ మొగుడికి షాక్ ట్రీట్‌మెంట్ యివ్వాలి బుద్ధి రావాలంటే' అని మీకు మెసేజ్ పెట్టమంది. 'ఒక రోజులో పిల్లలేం అవరులే' అంటూ ధైర్యం చెప్పింది.


"నీకెంత ధైర్యం? నాతో ఆటలాడతావా? స్నేహితురాలి మాటలు పట్టుకుని యిల్లొదిలి పోతావా? పో...పో... పిల్లలని తీసికెడతావా? అంతా నీ యిష్టమా?"

"అవును, అంతా నా యిష్టమే! మీ యిష్టం చెల్లుబడి కాదింక. పిల్లలని వుంచుకుంటారా, వుంచుకోండి. కోర్టుకెక్కి ఎలా తెచ్చుకోవాలో నాకూ తెలుసు. విడాకులు కావాలంటే మీరే కోర్టుకెక్కి తెచ్చుకోండి."

"ఎంత పొగరే నీకు, ఏమిటండీ, పెద్దవారు, మీ అమ్మాయి అలా మాట్లాడుతూంటే విని వూరుకుంటున్నారు."

"బాబూ, విని సంతోషిస్తున్నాం. దానికి ఆ ధైర్యం భగవంతుడి రూపంలో దుర్గ యిచ్చినందుకు. అణిచిపెట్టిన, తొక్కిపెట్టిన మెత్తని రబ్బరు కూడా వదలగానే ఇంతెత్తుకి లేస్తుంది. ఆడదీ అంతే బాబూ! భరించలేని స్థాయికి వస్తే ఆదిశక్తి అవతారం ఎత్తుతుంది. దాని ప్రతాపం చూపిస్తుందని యిప్పటికైనా తెలుసుకో!"

**(ఆకాశవాణి సౌజన్యంతో, సెప్టెంబర్ 2018)**


SMG Stone
SMG Stone pty ltd.
Web: http://www.smgstone.com.au
Phone : +61 2 9708 5566
Mobile : +61 418 696 672
Email: info@smgstone.com.au
STONE WITH LIFE
FOR STYLE AND ELEGANCE
FOR INDOORS AND OUTDOORS
Welcome to SMG Stone Pty Ltd . SMG Stone, based in Sydney, is committed to bring the nature to your homes from around the world. Established in 1992, SMG gained expertise in selecting, procuring and supplying natural stone from around the world. SMG has a huge selection of surfacing options for paving, building facades, lobbies, vanities, staircases and landscaping features. We are direct importers and wholesale distributors of quality natural stones such as granite, marble, slate, sandstones, cobble and the engineered stones in slab form for use in the manufacture of kitchen and vanity bench tops as well as other building uses.
Based in Sydney Australia with warehouses in Sydney and Melbourne, we are one of the reputed suppliers of an exclusive range of world class marble stone, granite and other natural stones. We import natural stone from around the world.
At SMG Stone Pty Ltd (SMG) we have the finest and largest product range. Our Sydney warehouse contain over 50,000sqm of natural stone. We have streamlined the supply chain for your convenience. We aim to achieve 100% client satisfaction by delivering a beautiful product with the highest quality and most importantly, with the right price. As project suppliers, we are able to procure natural stone according to your own specifications.
Specialized in the supply of natural stone products for hospitality, multi-family residential dwellings and institutional projects.
BRING NATURE TO HOMES
Designed by: DSLRCREW

# తెలుగు బడి

Telugu Association Sydney

# Telugu Badi

## తెలుగు బడికి ఆహ్వానం

## Welcome to Telugu Language School.

| We provide: | |
|---|---|
| ➢ Caring teachers<br>➢ Personal attention | ➢ Attractive learning activities<br>➢ Outcomes based teaching |

**A great opportunity for your child to learn Telugu.**

Enrol in your nearest school today for 2019 starting on Sun, 3-Feb-2019.

| Our Schools: | | |
|---|---|---|
| | Strathfield South PS | Eastwood PS |
| | Hambledon PS (Quakers Hill) | Hornsby South PS |
| | Darcy Rd PS (Wentworthville) | Holsworthy PS |

**When:** Every Sunday from 10 am to 12 noon (during school terms)

For details,
Visit: www.sydneytelugu.org
Call: 0402 169 963
Email: school@sydneytelugu.org




తెలుగు అసోసియేషన్ సిడ్నీ





# Kameswari



Computed according to Druk Siddhantham with Chitra Paksha Ayanamsa. Tidhi and Nakshtra are end times and Varjyam is start and end times in Australian Eastern Standard Time.

## OCTOBER 2019

**శ్రీ వికారి సంవత్సర**

**అశ్వీజ శు శు తదియ** to **కార్తీక శు తదియ**

Su – Suddha Ba – Bahula/Krishna
Va – Varjyam R – Raahu Kaalam
Full – Thidhi or Nakshtra spread over midnight to midnight (24 hrs).
Times applicable in NSW ACT VIC.

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>R - 16:30 to 18:30 | **పండుగలు/శలవలు**<br>7– NSW Labor Day<br>6 – దుర్గాష్టమి<br>7– మహార్నవమి<br>8– విజయ దశమి<br>27– దీపావళి<br>31– నాగుల చవితి | **6** AEDT Starts<br>శు అష్టమి 16:15<br>పూర్వాషాఢ 20:32<br>వ 5:05 to 6:48 | **13**<br>శు చతుర్దశి 6:00<br>ఉత్తరాభద్ర 13:22<br>వర్జ్యం లేదు | **20**<br>బ షష్ఠి 12:56<br>ఆరుద్ర 23:26<br>వ 7:39 to 9:16 | **27**<br>బ చతుర్దశి 17:52<br>హస్త 11:21<br>వ 18:29 to 19:55 |
| **MON**<br>R - 7:30 to 9:30 | **Sydney**<br>Sun Rise Set<br>1 6:33 18:56<br>8 6:24 19:01<br>15 6:15 19:07<br>22 6:06 19:13<br>29 5:59 19:19 | **7**<br>శు నవమి 18:01<br>ఉత్తరాషాఢ 23:01<br>వ 5:22 to 7:07 | **14** ●<br>శు పూర్ణిమ7:59<br>రేవతి 15:53<br>వ 2:38 to 4:24 | **21**<br>బ సప్తమి 12:09<br>పునర్వసు 23:04<br>వ 11:15 to 12:49 | **28** ●<br>బ అమావాస్య<br>14:38 చిత్ర 8:47<br>వ 13:52 to 15:19 |
| **TUE**<br>R - 15:00 to 16:30 | **1** అశ్వీజం<br>శు తదియ 18:25<br>స్వాతి 18:50<br>వ 2:07 to 3:34 | **8**<br>శు దశమి 20:20<br>శ్రవణం పూర్తి<br>వ 3:28 to 5:15 | **15**<br>బ పాడ్యమి 9:43<br>అశ్వని18:00<br>వ 13:39 to 15:23 | **22**<br>బ అష్టమి 10:50<br>పుష్యమి 22:08<br>వ 6:45 to 8:17 | **29** కార్తీకం<br>శు పాడ్యమి 11:44<br>స్వాతి 6:35<br>వ 11:45 to 13:13 |
| **WED**<br>R - 12:00 to 13:30 | **2**<br>శు చవితి 16:07<br>విశాఖ 17:23<br>వ 0:06 to 1:36<br>వ 21:16 to 22:49 | **9**<br>శు ఏకాదశి 22:45<br>శ్రవణం 1:46<br>వ 6:15 to 8:03 | **16**<br>బ విదియ 11:07<br>భరణి 19:48<br>వ 4:19 to 6:03 | **23**<br>బ నవమి 8:59<br>ఆశ్లేష 20:46<br>వ 10:12 to 11:43 | **30**<br>శు విదియ 9:16<br>విశాఖ 4:43<br>వ 8:31 to 10:02 |
| **THU**<br>R - 13:30 to 15:00 | **3**<br>శు పంచమి 14:38<br>అనూరాధ 16:38<br>వ 22:15 to 23:52 | **10**<br>శు ద్వాదశి పూర్తి<br>ధనిష్ఠ 4:43<br>వ 12:51 to 14:39 | **17**<br>బ తదియ 12:13<br>కృత్తిక 21:23<br>వ 8:36 to 10:18 | **24**<br>బ దశమి 6:33<br>మఖ 18:49<br>వ 7:47 to 9:15 | **31**<br>శు తదియ 7:30<br>అనూరాధ 3:28<br>వ 8:58 to 10:33 |
| **FRI**<br>R - 10:30 to 12:00 | **4**<br>శు షష్ఠి 13:58<br>జ్యేష్ఠ 16:43<br>వర్జ్యం లేదు | **11**<br>శు ద్వాదశి 1:22<br>శతభిషం 7:49 వ<br>14:59 to 16:46 | **18**<br>బ చవితి 12:52<br>రోహిణి 22:29<br>వ 14:07 to 15:47 | **25**<br>బ ఏకాదశి 3:42<br>పుబ్బ 16:29<br>వ 2:02 to 3:29<br>వ 22:56 to 0:22 | **Melbourne**<br>Sun Rise Set<br>1 6:57 19:23<br>8 6:46 19:29<br>15 6:36 19:36<br>22 6:26 19:43<br>29 6:18 19:50 |
| **SAT**<br>R - 09:00 to 10:30 | **5**<br>శు సప్తమి 15:14<br>మూల 18:47<br>వ 17:08 to 18:48 | **12**<br>శు త్రయోదశి 3:46<br>పూర్వాభద్ర 10:41<br>వ 21:21 to 23:08 | **19**<br>బ పంచమి 13:07<br>మృగశిర 23:08<br>వ 4:14 to 5:53 | **26**<br>బ ద్వాదశి 0:33<br>బ త్రయోదశి 21:13<br>ఉత్తర 14:00<br>వ 21:28 to 22:54 | **School Holidays**<br>**NSW** 1 Oct to 8 Oct<br>**VIC** 1 Oct to 8 Oct<br>**AEDT starts on Sun 06 October** |

ARA VAULTS

SAFE DEPOSIT BOXES

SECURE YOUR VALUABLES

BULLION JEWELLERY DOCUMENTS DATA CURRENCY

WESTERN SYDNEY'S

# MOST SECURE SAFE DEPOSIT BOXES

## OWNED & OPERATED BY INDUSTRY EXPERTS

Our private, state-of-the-art vault is equipped with multiple layers of advanced electronic security, providing our members with both world-class security and peace of mind. Visit ARA Vaults today to learn how we can provide the most secure storage for your valuables.



PH: 02 8326 7907

aravaults.com.au

# Apex Dental Centre

Gentle, caring, quality dentistry




*We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists*

## FOUR CONVENIENT LOCATIONS

| BAULKHAM HILLS | LIVERPOOL | QUAKERS HILL | WENTWORTHVILLE |
|---|---|---|---|
| Suite 110, 10 Century Cct | Suite 4,61 Moore St | 206 Farnham Rd | 31/15-17 Lane St |
| Tel: 8850 4525 | Tel: 9602 7815 | Tel: 9626 5553 | Tel: 98964949 |

**CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL**

**www.apexdentalcentre.com.au**

WESTMEAD
DOCTORS



Shop 6, Coles Complex
29-33 Darcy Road
WESTMEAD

PH: 9687 4000
WESTMEADDOCTORS.COM.AU

Open 7 days

BULK BILLING AVAILABLE

GENERAL PRACTICE

Telugu and
Hindi speaking
Female GPs
Male GPs

ALLIED HEALTH

Psychologist
Physiotherapist
Podiatrist
Dietitian

SPECIALISTS

Paediatricians
Adult Physician
Geriatrician
Cardiologist

ONSITE PATHOLOGY

# BRAND NEW MELBOURNE CBD & SOUTHBANK APARTMENTS

**1, 2 & 3 beds from $489,000* (Off-the-plan)**




Walk to Melbourne city centre, Arts Precinct, shopping, cafes, restaurants, parks, transport & more.

Easy Access to RMIT & Melbourne University.

Exclusive resident facilities: Indoor pool, gym, terrace courtyard, BBQ, concierge & more.

✔ **Low Owners Corporation Fees (Strata Fees)**

BUY DIRECT *from* AUSTRALIAN OWNED DEVELOPER

**INSPECT IN SYDNEY OFFICE BY APPOINTMENT:**

**299 Elizabeth Street, Sydney**

**1800 44 55 20**

Multilingual staff available, many Indian languages spoken

**centralequity.com.au**

CENTRAL EQUITY 30TH YEAR CELEBRATION

AWARD WINNING MELBOURNE DEVELOPER

*OVER 75 PROJECTS DELIVERED AS PROMISED*

*Price as at 28/6/2018 until sold.